
ఉత్తరాంధ్ర
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
25-1-2025
పేజీలు 12
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# ప్రపంచాన్నే మార్చకలిగే శక్తిమంతులు బాలికలు

## జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించాలి -రక్తహీనతను రూపుమాపేందుకు కృషి -హెచ్పీవి వేక్సినేషన్‌పై సీఎం దృష్టికి తీసుకువెళ్తా.. : రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**పార్వతీపురం, జనవరి 25, మేజర్‌న్యూస్**
బాలికల హక్కులను పరిరక్షిస్తూ, వారి అవసరాలను తీర్చగలిగితే సమాజంతో పాటు, ప్రపంచాన్ని మార్చకలిగే శక్తిమంతులు బాలికలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికల కొరకు ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించడమే సమాజంలో మహిళలకున్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. అందులో భాగంగా బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ బిడ్డ అంటే భారం కాదని బలమైన, ధైర్యవంతులైనవారని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం, బాలికల సాధికారత కొరకు ప్రతి ఆడపిల్లను చదివించి, వారిని సంరక్షించాలని అదే బేటీ బచావో - బేటీ పఢావో లక్ష్యమని అన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీన్ని నిరోధించేందుకు గ్రుడ్లు, పౌష్టికాహారం కలిగిన బలవర్ధకమైన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. లింగవివక్ష పట్ల సమాజంలో ఉండే అసమానతలు పూర్తిగా మిగతా 2లో

# జువైనల్ హోమ్‌ని సందర్శించిన మంత్రి అనిత



**ఆరిలోవ, జనవరి 25, మేజర్‌న్యూస్**
విశాఖ రూరల్ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న జువైనల్ హోమ్‌లో తలెత్తిన బాలికల సమస్యను నివృత్తి చేసేందుకు చిత్తశుద్ధితో తమ వంతు సహాయ సలహాలను ఇవ్వాల్సింది పోయి దీన్ని రాజకీయం చేసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడం వైసీపీకి తగదని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత అన్నారు. శనివారం ఉదయం ఆమె బాలల సదనంను సందర్శించి బాలి కలతో మాట్లాడి హోమ్ పనితీరు గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ హోమ్ లో ఐదుగురు బాలికలు తమను వెనక్కు పంపాలని హోమ్ సూపరింటెండెంట్ ను కోరగా ఈ అంశం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిధిలో ఉండ - టం వలన తక్షణమే అమలు జరపడానికి మిగతా 2లో

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జనవరి 25, మేజర్ న్యూస్**
ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ వినతని ఆయనకు అందజేశారు. వచ్చిన వినత పత్రాలను స్వయంగా పరిశీలించి గ్రీవెన్స్ కు హాజరైన రెవెన్యూ, ఇరిగేషన్, రహదా రులు, పంచాయితీ ,విద్యుత్ శాఖ అధికారా లకు అక్కడి కక్కడే ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశించారు. ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుం దని తెలిపారు. ముఖ్యంగా రబీలు సాగు చేసేందుకు రైతులు సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. కోటబొమ్మాళి మండలం తెంబూరు మీదుగా ఉన్న అసర్లసాగర్ నుంచి నీరువిదల చేయాలని కోరారు. వెంటనే ఇరిగేషన్ అధికారులతో చరవాణితో మా ట్లాడి మైనర్ ఇరిగేషన్ నుంచి నీరువిడుదల చేయాలని ఆదేశించారు. సుమారు 10 గ్రామాలకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. అలాగే ఒప్పంద అధ్యాపకలుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో అధికారులుతో పాటు మాజీ పీఏసీఎస్‌అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, తెదేపా నాయకులు, పీరు కట్ల విశ్వప్రసాద్, బగ్గు లక్ష్మణరావు పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జనవరి 25, మేజర్ న్యూస్ :**
ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విజయవాడలో శనివారం అవార్డు స్వీకరించారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, 5వ బెటాలియన్ కమాండెంట్ మలికా గార్గ్ కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు.

# గణతంత్ర దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

## విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్



**విజయనగరం బ్యూరో, జనవరి 25, మేజర్‌న్యూస్**
గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను జెసి సేతు మాధవన్ శనివారం సాయంత్రం పరిశీలించారు. పతాక ఆవిష్కరణ వేదిక, గ్రౌండ్, స్టాల్స్, శకటాల మార్గం, వీఐపీ గ్యాలరీ, ఇతర ఏర్పాట్లను తనిఖీ చేశారు. మార్పులు చేర్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు చోటుచేసు కోకుండా, లోటుపాట్లకు తావివ్వకుండా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జేసి స్పష్టం చేశారు. ఆర్డీవో డి.కీర్తి, తాహసీల్దార్ కూర్మనాధరావు, ఇతర అధికారులు జెసి వెంట ఉన్నారు.

# విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్**
విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు - 2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా కలెక్టర్ సంబంధిత అవార్డును అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను చైతన్యం చేయటం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఈ అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ కు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల ప్రక్రియలో పశ్చిమ నియోజకవర్గ ఆర్వోగా వ్యవహరించిన హుస్సేన్ సాహెబ్, భీమిలి ఏఈఆర్వోగా సేవలం దించిన పి. హరిదాసు, భీమిలి, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బీఎల్వోలుగా ఉత్తమ సేవలందించిన కిరణ్మయి, అనురాధ సీఎస్ చేతుల మీదుగా శనివారం అవార్డులు స్వీకరించారు.

# పటిష్ట ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు కీలకం

## పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జనవరి 25, మేజర్‌న్యూస్**
దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆర్.సి.యం కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్ల కార్డులను ప్రదర్శించి ఓటు హక్కు కాదు మన బాధ్యత కూడా, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు చైతన్య ర్యాలీ ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి స్ఫూర్తి నింపేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో 7,81,898 మంది ఓటర్లు కలిగియున్నారన్నారు. ఉన్నత విద్య కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే యువత ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్ల వినియోగ శాతం 80 నుంచి 82 వరకు నమోదుకాగా ఇంకా పెరగాల్సి బాధ్యత మిగతా 2లో

# టౌన్ ప్లానింగ్ అధికారుల పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలి

## పురపాలక శాఖ మంత్రి నారాయణకు, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్‌కు అసోసియేషన్ నేతలు వినతి



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు సారథ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణకు, ఇటీవల రాష్ట్ర పట్టణ పరిపాలక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్ కు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ జె విద్యుల్లతకు వినతిపత్రం అందజేశారు. టీపీవోలకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా, అసిస్టెంట్ డైరెక్టర్లను డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి వెంటనే ఫైల్ సిద్ధం చేయాలని డైరెక్టర్ ను ఆదేశించారన్నారు. ముఖ్య కార్యదర్శి మిగతా 2లో

# సముద్ర తాబేళ్లను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్‌న్యూస్**
పర్యావరణ పరిరక్షణలో విశేషపాత్ర పోషిస్తున్న సముద్ర తాబేళ్లను కాపాడుకోవాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో సముద్ర తాబేళ్ల పరిరక్షణకు తీసుకోవలిసిన చర్యలపై రెవిన్యూ, అటవీ, మత్స్యశాఖ, కాలుష్యనియంత్రణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో సముద్రతాబేళ్లు పాత్ర ఎంతో కీలకమని, వాటిని పరిరక్షించుటకు, వాటి సంతతిని పెంపొందించుటకు కృషిచేయాలన్నారు. సముద్ర తాబేళ్ల పరిరక్షణలో కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తీరప్రాంతంలో గ్రుడ్లు పెట్టడానికి వచ్చే తాబేళ్లను పరిరక్షించడంపై తీరప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. చేపల వేటలో తాబేళ్లకు హాని కలుగకుండా చూసేలా తీర ప్రాంత గ్రామాలలోని ప్రజలకు, మత్స్యకారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా అటవీ అధికారి ఎం. శామ్యూల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాబేళ్లు సుదీర మిగతా 2లో

# వైభవంగా గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

## ఆకట్టుకున్న నెల వేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు -పోటెత్తిన భక్తజనులు, కిక్కిరిసిన రహదారులు



**అనకాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:**
ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ ఎస్ ధర్మారావు, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ జూనియర్ ఎడిషన్ రమేష్, విజయలక్ష్మి తదితరులు దర్శించుకున్నారు. నూకంబిక దేవస్థానం తరపున అమ్మవారికి సారె సమర్పించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉత్సవాలను ప్రారంభించిన ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు బీమరశెట్టి రామకృష్ణ (రామ్కి), టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దాడి రత్నాకర్, డీఎస్పీ ఎం.శ్రావణి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, కార్పొరేటర్ మాధంశెట్టి చిన్నతల్లి నీలబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకోగా మిగతా 2లో



# ప్రపంచాన్నే మార్చకలిగే శక్తిమంతులు బాలికలు

(మొదటి పేజీ తరువాయి)

తొలగాలని, ఇందుకు తల్లితండ్రుల నుంచే మార్పురావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతీ ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి రంగాల్లో రాణించాలని, కావున చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు మంత్రి పిలుపు నిచ్చారు. జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో తల్లితండ్రుల్లో మార్పు తీసుకురావడం ద్వారా నిరోధించవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలంటే ఎనలేని గౌరవమని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు దూరదృష్టితో డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి వారు ఆర్థికంగా ఎదిగేలా చేసారని తెలిపారు. ప్రస్తుతం ప్రతీ మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం ఆకాంక్షిస్తున్నారని, ఆ దిశగా బాలికలు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్, బాలసదన్ ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అలాగే 220 మంది అనాథ పిల్లలకు నెలకు రూ.4వేలు చొప్పున ఆరు మాసాలకు కలిపి రూ.50 లక్షలు వెచ్చించినట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది అనాథ పిల్లలు ఉన్నారని, వారికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.48 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో ఆడపిల్లలు చదివే ప్రతి వసతి గృహం, పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు జారీచేసామని, లేనిచోట్ల వాటిని ఏర్పాటుచేయనున్నట్లు ఆమె చెప్పారు. లక్ష రూపాయల ఖర్చుతో ప్రతీ అంగన్వాడీ కేంద్రానికి తాగునీరు, మరుగుదొడ్డి ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్న సంగతిని మంత్రి గుర్తు చేసారు. బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికి ప్రతీ ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించుకోవాలని, లేని గృహాలను సందర్శించి అంగన్వాడీల ద్వారా తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఏర్పాటుచేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, మోసపూరిత ప్రకటనలను నమ్మి మోసపోవద్దని ఆమె బాలికలకు హితవు పలికారు. సర్వేకల్ కేన్సర్ నుంచి రక్షణ పొందేందుకు హెచ్పీవి వేక్సినేషన్ కార్యక్రమం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే రక్తహీనత ఉన్న మహిళలకు ఇంజక్షన్ ద్వారా ఒక గ్రాము రక్తం పెరిగేలా చర్యలు తీసుకున్న సంగతిని ఆమె గుర్తుచేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ల్యాప్ టాప్, అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం ప్రొసీడింగ్సును, రక్తహీనత కలిగిన గర్భిణీలకు, మహిళలకు అమ్మకు అమృత ఆహార కిట్లను ఆమె పంపిణీ చేసారు. రక్తహీనత నివారణ దిశగా అమ్మకు అమృత ఆహారం మరియు బేటీ బచావో -బేటీ పఢావో గోడ పత్రికలను కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. తదుపరి కిశోరి బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన ఆమె అనంతరం ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో భాగస్వామ్యమై గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ తో కలిసి సైకిల్ ఎక్కి తొక్కారు. ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్ష ఉండరాదని, అమ్మాయిలను బాగా చదివించి, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని విద్యార్థుల తల్లితండ్రులను కోరారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న సంగతిని ఆమె గుర్తుచేస్తూ, ముఖ్యంగా తల్లితండ్రుల్లో మార్పురావాలని, ఆ మార్పుతోనే ఆడపిల్లలు బాగా చదువుకుని, వారికి నచ్చిన రంగాల్లో విజయం సాధించగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతీ ఒక్క ఆడపిల్ల దీని ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఇందుకు చదువు తప్పనిసరి అని, కావున ప్రతి ఆడపిల్ల బాగా చదువుకోవాలని, విద్యకోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఆడపిల్లలంటే చులకన భావం ఉందని, బాల్య వివాహాలు జరిపిస్తున్నారని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. 18 ఏళ్లు పూర్తికాకుండా వివాహాలు చేసుకోవడం వలన భవిష్యతులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గుర్తుచేసారు. బాల్యవివాహాలను విడనాడి చదువును కొనసాగించేలా తల్లితండ్రులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అలాగే సోషల్ మీడియా పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హెచ్పీవి వేక్సిన్ వేయడం వలన సర్వేకల్ కేన్సర్ వంటి బారిన పడకుండా ఉంటారని, కావున వాటిని కిశోరి బాలికలకు వేయించాలని ఆయన మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శక్తిని మరింత పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు లేని సమాజమే లేదని, ప్రస్తుత భారత రాష్ట్రపతి కూడా ఒక మహిళేనని ఆయన గుర్తుచేసారు. ఆత్మవిశ్వాసంతో చదువుకొని అనుకున్నలక్ష్యాలను సాధించిన మహిళామణులు ఎందరో ఉన్నారని, వారందరూ నేటి కిశోరి బాలికలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వారందరూ విద్యతోనే అనుకున్న లక్ష్యాలను సాధించగలిగారని, అదే స్ఫూర్తితో ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఒక గృహిణి, విద్యావేత్త, పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకులు కావాలన్నా చదువే ముఖ్యమని, విద్య ఒక్కటే అన్నింటికీ మూలమని కలెక్టర్ స్పష్టం చేసారు. ఆడపిల్లలు సాధికారిత సాధించాలనే దిశగా గత పదేళ్లుగా బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంగతిని వివరించారు. ఈ ఏడాది జనవరి 22 నుంచి మార్చి 8వ తేదీ వరకు బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీని నివారణ కొరకు బలవర్ధకమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని చెప్పారు. రక్తహీనత కారణంగా మహిళల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, దానిని నిర్మూలించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న ఇంటికే రేషన్ తో పాటు అదనంగా పౌష్టికాహారం కలిగిన కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల, కళాశాలల్లో అందించే మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఆకుకూరలు, గ్రుడ్లు తప్పక తీసుకొని, రక్తహీనతను పారద్రోలేందుకు చేయీ చేయీ కలపాలని కలెక్టర్ అభిలషించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ సంచాలకులు పువ్వల లావణ్య, కాపు కార్పొరేషన్ సంచాలకులు గండి రామి నాయుడు, కొప్పులవెలమ కార్పొరేషన్ సంచాలకులు గొట్టాపు వెంకట నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్మయిదేవి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి టి.కనకదుర్గ, ఐసీడిఎస్ సీడీపీఓలు, సూపర్ వెజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు, తల్లితండ్రులు, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జువైనల్ హోమ్‌ని సందర్శించిన మంత్రి అనిత

(మొదటి పేజీ తరువాయి)

వీలు పడలేదన్నారు. ఈ కారణంగా బాలికలు మానసికంగా బలహీనపడి మూడు నాలుగు రోజులు నిరసన వ్యక్తం చేశా రన్నారు. అయితే ఈ విషయం తెలిసినప్పటికి తాను విజయవాడలో వున్నానని, వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులకు పరిస్థితిని తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నించవలసిందిగా సూచించా నన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నిర్ణయం మేరకు నలుగురిని వారి స్వస్థలానికి పంపామని, మరొక బాలిక విషయం కోర్టు పరిధిలో ఉండటం వలన. పంపలేకపోతున్నామన్నారు.

## వైభవంగా గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శించిన నేలవేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహలక్ష్మినాయ్డు, కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, దాడి కృష్ణ, కొణతాల కృష్ణంరాజు, కొణతాల వెంకట వరప్రసాద్, ఆలయ ప్రతినిధులు పెంటకోట వెంకట సత్యనారాయణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నర్సింగరావు (పైసా), కోరుబిల్లి సత్యనారాయణ, పెంటకోట సన్యాశినాయ్డు, మద్దాల ఓంశివ, పొలిమేర అచ్చియ్యనాయ్డు, మద్దాల చిరంజీవి, పొలిమేర రవి, ఎమ్.ఎల్వీ ప్రసాద్, పెంటకోట తౌడుబాబు, గండేపల్లి మురళి, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, ఆడారి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తాబేళ్లను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతం నుండి డిశంబరు నుండి మే నెల వరకు గ్రుడ్లు పెట్టుటకు జిల్లా తీరప్రాంతానికి వస్తాయని తెలిపారు. తీరప్రాంతానికి చేరుకొనే సమయంలో మరపడవలు,ట్రాలర్లు యొక్క చేపల వలలలో తాబేళ్లు చిక్కుకుంటాయని, వాటిని మత్స్యకారులు సురక్షితంగా మరల సముద్రంలో విడిచిపెట్టాలన్నారు. అదేవిధంగా తాబేళ్లు వలలోనుండి వెళ్లిపోయే విధంగా మత్స్యకారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో సోషల్ ఫారెస్ట్ డి.ఎఫ్.ఓ. జి. లక్ష్మణ్, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి.రమణ, జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్, యలమంచిలి సబ్ డి.ఎఫ్.ఓ. ఎ.సునీల్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు జి.అనిల్ కుమార్, జ్యోతిర్మయి, మెరైన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పటిష్ట ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

అందరిపై ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యువత ఓటుహక్కు నమోదు తోపాటు ఓటు హక్కు లేని వారికి ఓటర్ గా నమోదు చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. 18 ఏళ్లు నిండిన యువతకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డు లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.కొత్త ఓటర్లు నమోదులో సమర్ధవంతంగా పనిచేసిన బి ఎల్ ఓ లను ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ , వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా ధ్రువ పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మ చంద్రా రెడ్డి, తాసిల్దార్ జే.జయ లక్ష్మీ, ఉప తాసిల్దార్ పీ.కిరీటి, కళాశాల ప్రిన్సిపల్ రామారావు, జే.బి. తిరుమల ఆచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారుల పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో పట్టణ ప్రణాళిక విభాగాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చయాలని ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. మంత్రిని, ముఖ్య కార్యదర్శిని, డైరెక్టర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సత్తారు హరి దాసు, కార్యదర్శి మోహన్బాబు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బెగ్, వెంకటరావు, పి నాయుడు, వెంకటరమణ, రఘునాథ్ రావు, వినయ్ ప్రసాద్ ఉన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

## ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఓటరు గుర్తించాలి... జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్ న్యూస్:** ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఓటరు గుర్తించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర యూనివర్సిటీ వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్ బాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందన్నారు. ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదవ్వడంతో పాటు తమ చుట్టు ప్రక్కల వారిని కుడా ఓటర్ గా నమోదు చేసుకొనేలా భాద్యత వహించి కిషోర్ బాబు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద కానీ, ఎన్నికల సంఘం మొబైల్ యాప్ లో గానీ ఓటు నమోదు గావించాలన్నారు. భారత ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 21 ఏళ్ల నుంచి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం జరగిందన్నారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, ఓటు హక్కు పొందాలని సూచించారు. ప్రతీ ఒక్కరు దేశ అభివృద్ధి కోసం విధిగా ఓటు హక్కు వినియోగించుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా దేశానికి మంచి భవిష్యత్ ఉండేలా సేవ చేయాలన్నారు. పౌరులకు ఉండే ఓటు అనే ఆయుధం ద్వారా సుపరిపాలనను అందించే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరి తో ప్రొఫెసర్ కిషోర్ బాబు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ, యువకులకు ఓటరు కార్డులు అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ సేవలు కనబరచిన బి.ఎల్. ఓ లకు, ప్రతి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయో వృద్దులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ముందుగా వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు, అధికార్లు సిఎంఆర్ సెంట్రల్ నుండి వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం వరకు ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భవాని శంకర్, ఆర్డీఓ కే సంగీత్ మధుర్, ఎస్డీసీ లు ఎస్ మధుసూదన్ బాబు, జె సీతారామారావు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.




# ప్రతీ ఒక్కరూ అక్షరాస్యులు కావాలి

## పాచిపెంట ఎంపిడిఓబి జే పాత్రో

**పాచిపెంట, జనవరి 25, మేజర్ న్యూస్:-** ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత మీ అందరిపై ఉందని డ్వాక్రా మహిళా సంఘాల సమావేశంలో పాచిపెంట ఎంపీడీవో బి జే పాత్రో పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆయన మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో 170 మంది మహిళలు కు ఉల్లాస ఫేస్ -2 కార్యక్రమం లో మాట్లాడారు.అందరికీ చదువు అదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా మహిళా సంఘాలలో చదువుకున్న మహిళలకు శిక్షణ కల్పించి 15 సంవత్సరాలు పైబడి నిరక్షరాశులకు చదువు అందించే విధంగా బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఒక్కొక్క మహిళ సంఘం ప్రతినిధి పదిమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. అలా చేస్తే మండలంలో 1700 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్కొక్క సంఘం ప్రతినిధిని డయాస్ వైపు పిలిచి వారిలో నెలకొన్న ప్రతిభను వెలికి తీశారు. వారు నిరక్షరాస్యులును ఏ విధంగా అక్కరాస్యులు గా తీర్చిదిద్దుతారనేది వారికి శిక్షణ కల్పిస్తూ చక్కగా చెప్పిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వెలుగు సిసి పి రామకృష్ణ పలువురు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.





## తాటిపర్తి, దుప్పిలపాడులో పశువైద్య శిభిరాలు

**కోటబొమ్మాళి, జనవరి 25, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం. ప్రజ్ఞచ్చైతన్యలు అన్నారు. మండలంలోగల తాటిపర్తి, దుప్పిలపాడు గ్రామాల్లో శనివారం ఉచిత పశు వైద్య శిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 104 గొర్రెలకు, 79 మేకలకు నట్టల నివారణ మందులు, 651 గొర్రెలకు , 113 మేకలకు అమ్మవారు టీకాలు, 346 కోళ్లల్లో కొక్కెర వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే అనారాగ్యంతో ఉన్న 18 పశువులకు, 10 ఎదకురాని ఆవులకు, 13 చూడి పశువులకు, , 7 చూడి నిలవని పశువులకు గర్భస్థ పరీక్షలు చేశారు. గతంలో వేయని పశువులకు 12 జబ్బవాపు, 23 గొంతువాపు, 09 ముద్ద చర్మవ్యాధి, 11 గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు బి. రాంబాబు, సీహెచ్. రాంబాబు, గ్రామ పెద్దలు మెండ అప్పారావు, కూన జనార్ధనరావు, మెండ సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరి నూర్పిడిలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి - సూచనలు అందజేసిన ఎలక్ట్రికల్ ఈఈ యోగేశ్వరరావు

**ఆమదాలవలస రూరల్, జనవరి 25, మేజర్ న్యూస్** పొలాల్లో రైతులు యంత్రాలతో వరికుప్పలు నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ పైడి యోగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. పొలాల్లో ధాన్యాన్ని నూర్పిడి యంత్రాల ద్వారా చేసే సమయంలో ఎండు గడ్డి గాలివలన విద్యుత్ 11 కేవీ, 33కేవీ వైర్లుపై పడి ఉంటున్నాయి. దీనివలన రాత్రి వేళల్లో మంచు తాకిడి విద్యుత్‌వైర్లుపై ఉన్న ఎండిగడ్డి వలన షార్ట్‌సర్క్యూట్ జరిగి బ్రేక్ డౌన్ కారణంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. రైతులు, నూర్పిడి యంత్ర వాహనదారులు వరి పంటను నూర్పిడి చేసే సమయంలో విద్యుత్ వైర్లు వైపు కాకుండా వేరొక మార్గం వైపు నూర్పిడి చేస్తే తీగలపై గడ్డి నిల్వ ఉండదు. రైతులు ఈ సమస్యను గుర్తించి నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ సిబ్బందితో నూర్పిడి చేసే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు సహకరించి ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించి వరి నూర్పిడిని చేసుకోవాలని సూచించారు.



# రహదారికి ఇరువైపుల మొక్కలు తొలగించేందుకు చర్యలు

**మన్యం జిల్లా ఎస్ పి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు తొలగింపు**
**స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**
**రహదారి మలుపులో మొక్కలు తొలగించడంతో తొలగిన ఇబ్బందులు**




**గరుగుబిల్లి, జనవరి 25, మేజర్ న్యూస్:**
పార్వతీపురం గరుగుబిల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పరిధి లోని గొల్లవానివలస రహదారి సమీపంలోని మలుపులో పిచ్చి మొక్కల ను తొలగించేందుకు మండల పోలీస్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గొట్టివలస రహదారి మలుపులో ఉన్న పిచ్చి మొక్కలను శ్రమదానంతో తొలగిం చడం జరిగిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు తెలిపారు. రహదారి మలుపులో పిచ్చి మొక్కలు అధికంగా ఉండ టంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో దగ్గరకు వచ్చి నంత వరకు కనబడకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఈమేరకు శ్రమదానముతో రహదారి మలుపులోని పిచ్చి మొక్క లను తొలగించడం జరిగిందని ఎస్సై రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బివిపురంలో పశువైద్య శిబిరం నిర్వహణ

**పశువైద్య శిబిరమును ప్రారం భించిన సర్పంచ్ బొత్స లక్ష్మి**
**వాలుపోస్టర్లు ఆవిష్కరించిన తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ తదితరులు**
**పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి... జగదీష్**

**గరుగుబిల్లి, జనవరి 25, మేజర్ న్యూస్:**




గ్రామపంచాయతీల్లో నిర్వ హిస్తున్న పశు వైద్య శిబిరాలు రైతు లకు ఎంతో ఉపయోగమని మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ అన్నారు. మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిర మును సర్పంచ్ బొత్స లక్ష్మీతో పాటు, మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ లు ప్రారం భించారు. ఈసందర్భంగా పశు వైద్య శిబిరమును ప్రారంభించిన అనం తరం సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. మండల తెలుగు యువత అధ్య క్షులు బొత్స జగదీష్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం రైతులకు ఎంతగానో ఉప యోగ పడతాయని పేర్కొన్నారు. ఈమేరకు రైతులు తమ పశువులకు తనిఖీలు నిర్వహించు కోవాలని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇవ్వ డం జరుగుతుందని జగదీష్ పేర్కొ న్నారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వతేదీ వరకు ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయా గ్రామాల్లో నిర్వ హించనున్నామని పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంటపాటికి భారత సేవాద్రష్ట అవార్డు ప్రధానం

**మన్యం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ఉన్న సూర్యారావు**
**సూర్యారావు సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన టీవీ టూరిజం సంస్థ**
**అభినందనలు తెలిపిన సంఘ సభ్యులు మధుసూదనరావు, తదితరులు**

**గరుగుబిల్లి, జనవరి25 ,మేజర్ న్యూస్:**



పార్వతీపురం మన్యం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షు లు పెంటపాటి సూర్యారావుకు విశాఖపట్నంకు చెందిన టి వి టూరి జం సంస్థ తరఫున భారత సేవాద్రష్ట అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షు లుగా పెంటపాటి సూర్యారావు చేసి న సేవలను గుర్తించిన విశాఖపట్నం టీవీ టూరిజం సంస్థ 2025వ సంవ త్సరముకు గాను భారత సేవా ద్రష్ట అవార్డుకు ఎంపిక చేశారు. ఈమేర కు విశాఖపట్నం దస్పల్లా హొటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్వ తిపురం మన్యం జిల్లా వినియోగ దారుల సంఘం అధ్యక్షులు పెంట పాటి సూర్యరావుకు భారత సేవా ద్రష్ట అవార్డును ప్రధానం చేశారు. మన్యం జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పెంటపాటి సూర్యారావుకు భారత సేవాద్రష్ట అవార్డును ప్రధానం చేయడం పట్ల వినియోగదారుల సంఘ సభ్యులు నల్ల మధుసూదనరావు, మాన్యం రామకృష్ణ ,గొర్లి అప్పలరాజు, మేడి శెట్టి ఈశ్వరరావు వారణాసి శ్రీహరి రావు, ఊర్మిళమ్మ, తదితరులు అభినందనలు తెలియజేశారు

# సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ.....



**సీతానగరం జనవరి 25 మేజర్ న్యూస్.....**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయి లో నిర్వహించిన పోటీలలో సీతానగరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్ లో ద్వితీయస్థానాన్ని సాధించిన తాన్న .అవిష వెన్నెల ప్రియాంక, జి.తనూజ . చందక దేవీప్రసాద్, గ్రీష్మ గౌరవ జిల్లా కలెక్టర్ . ఎ.శ్యామ్ ప్రసాద్ గారి చేతుల మీదుగా మెమెంటోస్ . సర్టిఫికేట్స్ పొందడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులైన జి.జగన్మోహనరావు, డి.రామారావు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా. ప్రసన్నలక్ష్మి పాఠశాల యాజమన్య కమిటీ చైర్ పర్సన్ పలగర శ్రీదేవి . పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**మండల ఇన్చార్జి తహసిల్దార్ బూరాడ సుందర్రావు వెల్లడి**
**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ**
**పాల్గొన్న ఆర్ ఐ శ్రీనివాసరావు, తేజేశ్వరరావు,తదితరులు**




**గరుగుబిల్లి ,జనవరి 25 ,మేజర్ న్యూస్:**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం అధికారులు శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు జిల్లా పరి షత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు ఓటు యొక్క ఆవశ్యకత తెలియజేసేం దుకు మానవహారం నిర్వహించడం తోపాటు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇంచార్జ్ తహ సిల్దార్ బూరాడ సుందరరావు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రా యుధము లాంటిదని పేర్కొన్నారు. అదేవిధంగా దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. మండల రెవెన్యూ పరిశీలకులు పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేం దుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి స్ఫూర్తి నింపేందుకు ప్రతి సంవ త్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమమును నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ కార్యాలయం సీనియర్ సహాయకులు తామరకండి రమేష్, జూనియర్ సహాయకులు గులిపల్లి తేజేశ్వరరావు, కంప్యూటర్ ఆపరే టర్ బసవ సాయిపవన్, వి ఆర్ ఎ లు గంట చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో విజేతగా నిలిచిన కల్పనకు ప్రశంసాపత్రం అందజేత

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు**
**విజేతలుగా నిలిచిన వారికి బహుమ తులు అందజేసిన బి ఎల్ వోలు**




**గరుగుబిల్లి, జనవరి 25, మేజర్ న్యూస్:**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని బి ఎల్ ఓ కేంద్రా ల్లో ముగ్గుల పోటీలు, వ్యాసరచన, తదితర పోటీలను నిర్వహించారు. ఈమేరకు మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఆవరణలోని బిఎల్ఓ కేంద్రంలో ముగ్గురు పోటీలను నిర్వ హించారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రం అంద జేశారు. ముగ్గుల పోటీల్లో విజేతగా నిలిచిన మరడాన కల్పనకు ప్రశంసా పత్రమును బి ఎల్ ఓ తో పాటు పాఠ శాల ఉపాధ్యాయులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ%శీ%బంగి నరసింహ మూర్తి, అంగన్వాడి వర్కర్ ఎస్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని బిఎల్ఓ కేంద్రాల్లో ముగ్గుల పోటీలను, వ్యాసరచన, పోటీలను నిర్వహించారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కామ్రేడ్ విజయ్ గౌరిని గెలిపించండి.



**శ్రీకాకుళం జనవరి 25 మేజర్ న్యూస్ :**
శ్రీకాకుళంలోని స్థానిక ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఉదయం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కామ్రేడ్ కె విజయ గౌరీ పర్యటించి తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని శాసనమండలిలో పిడిఎఫ్ గొంతుకతో పాటు మహిళగా మహిళల సమస్యలపై అవగాహన ఉన్న ఉద్యమ అభ్యర్థి గా పనిచేస్తానని కామ్రేడ్ విజయ్ గౌరీ అన్నారు. తనను గెలిపించాలని ఆమె కోరారు.. మహిళలు బాలికల విద్య కోసం తన వంతు కృషి చేస్తానని శాసనమండ లిలో ఇదే సమస్యలపై ప్రశ్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, జెవీ వి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ యూటీఎఫ్ పూర్వ కార్యదర్శి ఎం వాగ్దేవి జి శ్రీరామ్ చంద్ర మూర్తి టీ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ





**దుంబ్రిగుడ, జనవరి 25, మేజర్ న్యూస్:-**
మండలంలోని అరమ పంచాయతీ మారుమూల పీటీజీ గ్రామం జుబ్రిపాడులో డీఎంహెచ్ఓ జమాల్ బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీలో సందర్శించిన ఆయన బాలింతలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. అనంతరం 104ద్వారా జుబ్రిపాడులో జరిగిన వైద్య శిబిరంలో సందర్శించిన ఆయన నాడి పట్టి గిరిజనులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఇంటింటికెళ్లి మాతా శిశు వైద్య సంరక్షణకు కల్పించిన కార్డును విధిగా పరిశీలించారు.



చిన్నారులకు అందుతున్న వైద్యం తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలను నిర్వహించిన ఆయన శస్త్ర చికిత్సలకు సిద్ధంగా ఉండాలని గిరిజనులకు ఆయన సూచించారు. వైద్యాధికారులు రాంబాబు, అంభిక రమణి, ఎంపీహెచ్ఐవో శౌరి, పీహెచ్ఎన్ రత్నం, హెచ్ వి మంజుల, హెచ్ఎస్ రామారావు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ డిజైన్ తెలుసుకునేందుకు పరిశీలనకు వెళ్లిన విద్యార్థులు

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు వెల్లడి**
**పీఎం శ్రీ పథకం కింద ఒకేషనల్ కోర్సులు అమలు**
**ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్ర వెల్లడి...**



**గరుగుబిల్లి, జనవరి 25 ,మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శనివారం టైలరింగ్ కోర్సులో భాగ ముగా ఫ్యాషన్ డిజైన్ ను పరిశీలిం చేందుకు విద్యార్థులను బస్సులో సంబంధిత ఉపాధ్యాయులు బొబ్బి లి తీసుకువెళ్లారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పి ఎమ్ శ్రీ పథకం కింద ఒకేషనల్ కోర్సులను ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేపథ్యంలో టైలరింగ్ కోర్స్ తో పాటు, బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగం ,తదితర కోర్సులను విద్యార్థులు నేర్చుకోవడం జరుగు తుందని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ ఎల్ పాత్రుడు తెలి పారు. ఇందులో భాగంగా ఫ్యాషన్ డిజైన్ ను పరిశీ లించేందుకు విద్యా ర్థులను బస్సులో తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా వృత్తివిద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించు కోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యా యులు కల్లూరి రవీంద్ర ,వృత్తి విద్య ఉపాధ్యాయులు జయశ్రీ, ఉపాధ్యాయులు గోవింద్ , రాము, లిల్లీ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో పశు వైద్య శిబిరాలు...




**సీతానగరం, జనవరి 25 మేజర్ న్యూస్........**
మండలంల గ్రామాల లక్ష్మీపురం వెంకటాపురం గ్రామాలలో శనివారం నాడు పశువుల వైద్య శిబిరాలు పశు వైద్యాధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా ర.పశుసంవరక శాఖ ఏడి సిహెచ్ దేని కుమార్ మాట్లాడుతూ పాడే పశువులు రైతులు గ్రామాల్లో జరిగే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ శిబిరాలలో పశువులకు టీకాలు వేయబడతాయని అన్నారు అలాగే గర్భధారణ సంబంధించి వ్యాధులకు తనిఖీలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఈ వైద్య శిబిరాల ద్వారా పలు పశువులకు అవసరాల మేరకు టీకాలు వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పశ వైద్య మండల బస్సు వైద్య అధికారి ఎస్ రామారావు సిబ్బంది గ్రామ పెద్దలువు తోపాటు రైతులు పాల్గొన్నారు

# ఆర్ ఐ టి ఐ లో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 25. (మేజర్ న్యూస్).**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక భద్రగిరి ఆర్ ఐ టి ఐ లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేటింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. వీటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. సునీల్ కుమార్, ఐటిఐ ఇన్స్ట్రక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఈవోపీఆర్డి కేకే కుమార్ వర్మ .....



**సీతానగరం జనవరి 25 మేజర్ న్యూస్**
మండలం చినబోగిలి.తామర కండి. బగ్గం దొర వలస గ్రామాలలో పారిశుధ్య పనులను ఈవోపీఆర్డి కేకే కుమార్ వర్మ శనివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రోడ్డు కిరువైపులా పారేసిన చెత్త చెదారాన్ని జెసిపిలతో తొలగించడం జరిగిందని అలాగే మంచినీరు ట్యాంకులలో బీచింగ్ తోశుభ్రం శుభ్రం చేయించామని తెలిపారు . అన్ని పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేస్తున్నారని తెలిపారు అనంతరం సచివాలయాలను సందర్శించి సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పి తిరుపతిరావు డి శ్రీనివాసరావు ఎం ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి వేదికగా రచ్చబండ



దుంబ్రిగుడ, జనవరి 25 మేజర్ న్యూస్: -

గ్రామాల అభివృద్ధికి వేదికగా రచ్చబండలు నిలుస్తాయని సర్పంచ్ సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయతీ లోగిలి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2లక్షలతో రచ్చబండ (ప్రజావేదిక) నిర్మాణానికి ఎంపీటీసీ సభ్యురాలు జెమ్మాతో కలిసి భూమి పూజను నిర్వహించారు. రచ్చబండ నిర్మాణానికి గ్రామస్థుల సంపూర్ణ మద్దతు కావాలన్నారు. వీధి దీపాల మరమ్మతు, తాగునీరు, పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

# దుంబ్రిగుడలో ఓటర్ల దినోత్సవం





దుంబ్రిగుడ, జనవరి 25 మేజర్ న్యూస్:-

మండల కేంద్రం దుంబ్రిగుడలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలిలోని జాతీయ రహదారిలో జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్ మాట్లాడారు. ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును పొందాలని ఆయన సూచించారు. అనంతరం ప్రతిజ్ఞను చేపట్టారు. జూనియర్ కళాశాల ఆకడమిక్ గైడెన్స్, మానిటర్ ఇన్సెల్ ఇన్చార్జి వీఎస్ చంద్రశేఖర్, అధ్యాపకులు పూర్ణేశ్వరరావు, పార్వతమ్మ, సరోజిని, కోడలక్ష్మి, సౌజన్య, రమేష్, కమల్నాథ్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా వాలీబాల్ టోర్నీ విజేత గరెళ్ల వలస






పాచిపెంట, జనవరి 25, మేజర్ న్యూస్:-

ఆటలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం నిరుద్యోగ సమస్య తీరుతుందని సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ అన్నారు. శనివారం పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు రూరల్ సర్కిల్ పాచిపెంట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సురేష్ ఆధ్వర్యంలో జరిగిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ లో పాచిపెంట మండలానికి సంబంధించి 31 టీంలు పోటీలో పాల్గొన్నాయని తెలిపారు. వాటిలో దశలవారీగా క్వార్టర్ ఫైనల్ కు 8 టీంలు, సెమీ ఫైనల్ కీ నాలుగు టీంలు, ఫైనల్ కు రెండు టీంలు, చేరగా ఫైనల్ కు చేరిన సరాయి వలస, గరెల్లవలస రెండు టీం ల మధ్య పోటీ జరగగా గరెల్లవలస టీం ఫైనల్ లో విజయం సాధించింది. టీములు మధ్య పోటీ ఉత్కంఠ భరితంగా జరిగింది. వచ్చిన టీం లన్ని కూడా ఆట యొక్క నియమాలను పాటించి సహకరించడం జరిగింది. ఈ టోర్నీకి పిడి లు ప్రతాప్, సన్యాసి, ప్రశాంత్ లు రిఫరల్ గా నియమించడం జరిగింది. ఈ టోర్నీ చక్కగా నిర్వహించుటకు సహకరించినటువంటి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హెచ్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ అయినటువంటి వి ఏ మోహన్ రావుకు పాచి పెంట పోలీస్ తరఫునుంచి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. టోర్నీ నిర్వహణలో సాలూరు రూరల్ సీఐ పీ రామకృష్ణ , ఎస్ఐ పాచిపెంట కె.వి సురేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. తదుపరి ఈ టోర్నీలో గెలిచిన గరెళ్ల వలస టీం పోలీసులు నిర్వహిస్తున్నటువంటి జిల్లాస్థాయి టోర్నీలో పాల్గొంటుందని ఎస్ ఐ వెంకట సురేష్ తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ అక్షరాస్యులు కావాలి

**పాచిపెంట ఎం పి డి ఓ బి జే పాత్రో**

పాచిపెంట, జనవరి 25 మేజర్ న్యూస్-



ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత మీ అందరిపై ఉందని డ్వాక్రా మహిళా సంఘాల సమావేశంలో పాచిపెంట ఎంపీడీవో బి జే పాత్రో పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆయన మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో 170 మంది మహిళలు కు ఉల్లాస ఫేస్ -2 కార్యక్రమం లో మాట్లాడారు.అందరికీ చదువు అదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా మహిళా సంఘాలలో చదువుకున్న మహిళలకు శిక్షణ కల్పించి 15 సంవత్సరాలు పైబడి నిరక్షరాశులకు చదువు అందించే విధంగా బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఒక్కొక్క మహిళ సంఘం ప్రతినిధి పదిమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. అలా చేస్తే మండలంలో 1700 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్కొక్క సంఘం ప్రతినిధిని డయాస్ వైపు పిలిచి వారిలో నెలకొన్న ప్రతిభను వెలికి తీశారు. వారు నిరక్షరాస్యులును ఏ విధంగా అక్కరాస్యులు గా తీర్చిదిద్దుతారనేది వారికి శిక్షణ కల్పిస్తూ చక్కగా చెప్పిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వెలుగు సిసి పి రామకృష్ణ పలువురు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# వెలగపూడి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- ఏడువాక ను అభినందించి సర్టిఫికెట్ అందజేసిన ఎమ్మెల్యే**

ఆరిలోవ, జనవరి 25, మేజర్ న్యూస్



విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు నిర్వహించారు . సుమారు 405 మంది రక్తదానం చేశారు. 12వ వార్డు లీలా సుందరయ్య నగర్, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో యూత్ పాల్గొనడంతో ఎమ్మెల్యే అభినందించి, రక్తదాన సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు , విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఓటరుగా నమోదు కావాలి

చీపురుపల్లి జనవరి 25 మేజర్ న్యూస్:



అందరూ 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా నమోదు కావాలని ఆర్డీవో సత్యవాణి కోరారు. నియోజకవర్గ కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం తహశీల్దార్ ఎన్ రాజారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం, గాంధీ బొమ్మ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ, అనంతరం మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఓటరు నమోదు అధికారి, రెవెన్యూ డివిజినల్ అధికారి జి.వి.సత్యవాణి, తహశీల్దారు ఎన్.రాజారావు, ఎన్నికల, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ అక్షరాస్యులు కావాలి

**ఎంపీడీవో పి . త్రివిక్రమారావు**

సీతానగరం, జనవరి 25 మేజర్ న్యూస్ ..

..ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత మీ అందరిపై ఉందని ఎంపీడీవో పి . త్రివిక్రమారావు



అన్నారు శనివారం నాడు వెలుగు ఏపీఎం శ్రీరాములు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మహిళలు కు ఉల్లాస ఫేస్ -2 కార్యక్రమం రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ చదువు అదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా మహిళా సంఘాలలో చదువుకున్న మహిళలకు శిక్షణ కల్పించి 15 సంవత్సరాలు పైబడి నిరక్షరాశులకు చదువు అందించే విధంగా బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఒక్కొక్క మహిళ సంఘం ప్రతినిధి పదిమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. అక్షరాస్యులుగా తీర్చిదిద్దగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరక్షరాస్యులును ఏ విధంగా అక్కరాస్యులు గా తీర్చిదిద్దుతారనేది వారికి శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జువైనల్ హెూమ్ని సందర్శించిన మంత్రి అనిత



ఆరిలోవ, జనవరి 25, మేజర్ న్యూస్

విశాఖ రూరల్ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న జువైనల్ హెూమ్ లో తలెత్తిన బాలికల సమస్యను నివృత్తి చేసేందుకు చిత్తశుద్ధితో తమ వంతు సహాయ సలహాలను ఇవ్వాల్సింది పోయి దీన్ని రాజకీయం చేసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడం వైసీపీకి తగదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత అన్నారు. శనివారం ఉదయం ఆమె బాలల సదనంను సందర్శించి బాలి కలతో మాట్లాడి హెూమ్ పనితీరు గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ హెూమ్ లో ఐదుగురు బాలికలు తమను వెనక్కు పంపాలని హెూమ్ సూపరింటెండెంట్ ను కోరగా ఈ అంశం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిధిలో ఉండ - టం వలన తక్షణమే అమలు జరపడానికి వీలు పడలేదన్నారు. ఈ కారణంగా బాలికలు మానసికంగా బలహీనపడి మూడు నాలుగు రోజులు నిరసన వ్యక్తం చేశారన్నారు. అయితే ఈ విషయం తెలిసినప్పటికి తాను విజయవాడలో వున్నానని, వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులకు పరిస్థితిని తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నించవలసిందిగా సూచించానన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నిర్ణయం మేరకు నలుగురిని వారి స్వస్థలానికి పంపామని, మరొక బాలిక విషయం కోర్టు పరిధిలో ఉండటం వలన. పంపలేకపోతున్నామన్నారు.


# నరేంద్ర మోదీ ఆస్థానం పుస్తకావిష్కరణ



విజయనగరం టౌన్ , జనవరి 25 , మేజర్ న్యూస్ :

విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన నరేంద్ర మోదీ ఆస్థానం పుస్తకాన్ని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఆవిష్కరించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ క్యాబినెట్లో ఉన్న 71 మంది మంత్రుల రాజకీయ, వ్యక్తిగత జీవిత విశేషాలపై పుస్తకం బాగుందని రచయితను జయప్రకాష్ నారాయణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుందరపును కలిసిన వైసీపీ ఎంపీటీసీలు



మునగపాక జనవరి 25 మేజర్ న్యూస్

మండలంలో వైయస్సార్ పార్టీకి చెందిన 7 మంది ఎంపీటీసీలు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ను వారి స్వగృహంలో మర్యాదగాపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ గతంలో జరిగిన మండల పరిషత్ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి, రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా పని చేస్తానని ఆరోజు హామీ ఇచ్చానని అన్నారు, ప్రత్యక్ష ఎన్నికలలోనే పార్టీలని, ఎన్నికలయ్యాక గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అన్నారు, గ్రామాలలో మనం చేసిన అభివృద్ధి పనులే చిరస్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు,కాండ్రేగుల కిరణ్, ఇల్లా శిరీష నాగేశ్వరరావు, కాండ్రేగుల వెంకటలక్ష్మి,శరగడం అప్పలనాసమ్మ,శరగడం జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు

# సి ఎస్ ఆర్ నిధులతో ఊర చెరువు అభివృద్ధి- ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు





మునగపాక జనవరి 25 మేజర్ న్యూస్

మండలం లో నాగవరం గ్రామంలో నీటీ వనరుల పునరుద్ధరణ పథకం (ఏషియన్ పెయింట్స్ %జూ=% సౌజన్యంతో) కింద సుమారు 23 లక్షల రూపాయలతోఊర చెరువు అభివృద్ధి పనులను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్,ఏషియన్ పెయింట్స్ అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. .అనంతరం ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ.%జ. రా. =%. నిధుల నుండి మునగపాక మండలంలో పలు గ్రామాల్లో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని చెబుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా. మన నియోజకవర్గ అభివృద్ధి లో వెనుకబడిందని తెలియజేశారు అలాగే భవిష్యత్తులో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరచాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలియజేశారు అలాగే ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళలతో మాట్లాడారు, పేమెంట్లు సకాలంలో మీ అకౌంట్లో జమ అవుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు,ఈకార్యక్రమంలో. ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు. కూటమి నాయకులు మల్ల జయలక్ష్మి. ఆడారి మంజు, ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు ,సర్పంచ్ పాలిపిని రమణమ్మ, పాలిపిని సత్యనారాయణ,టెక్కలి పరశురాం. , కాళ్ళ చంద్రమోహన్, మల్ల వరహా నర్సింగరావు,మల్ల కాళేశ్వరరావు, మొల్లటి ఆనంద్, పల్లి నర్సింగరావు, ఎల్లప్ప సంతోష్, కొయిలాడు గంగాధర్, వీర మహిళ సరోజినీ,. దేవేశ్వరరావు మెగా సత్యం. పాలపిన రాము. పాలిపినిఅప్పారావు చెప్పా శ్రీను. పాలిపిని చిన్న. నాగేశ్వరరావు. ఎల్లేటి మాధవ ఇందల ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## గుడ్డ(జూట్) సంచులను వినియోగించండి - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత - ఉర్లం.శివతేజ పట్నాయక్



**శ్రీకాకుళం జనవరి 25 మేజర్ న్యూస్:**
సామాజిక బాధ్యత మనందరిదని, వీలైనంతవరకు గుడ్డ (జూట్) సంచులను వినియోగించాలని సంఘ సేవకులు, ఉర్లం.శివతేజ అన్నారు. మదర్స్ లవ్ ఫౌండేషన్, జీఈవో (గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్) సంయుక్తంగా శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె (జూట్) సంచుల వాడకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ఇంటి నుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం రానున్న ఆరోగ్యకర సమాజానికి నాందని, మార్పు మనతోనే మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మదర్స్ లవ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుప్రజ రౌత్, జీఈవో అధ్యక్షులు సద్గుణ, సాయి బాబా ఈవెంట్స్ బాబా, మాట్లాడుతూ రానున్న రాష్ట్రపండుగ, ఆది ఆరాధ్యదైవం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథ సప్తమి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మూడు రోజులు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు ధన్యవాదాలన్నారు. రాష్ట్ర పండుగలో భాగంగా స్వామి వారి దర్శనానికి వివిధ రాష్ట్రాలనుండి లక్షలాది భక్తులు తరలివస్తారని, భక్తులు వీలైనంతవరకు ప్లాస్టిక్ సంచులకు బదులు, గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ సంచులతో పర్యావరణ కాలుష్యం వాటిల్లటమే కాకుండా, కాన్సర్ తోపాటు అనేక రోగాలకు కారకులవుతామన్నారు. అలాగే ఒక్క సారి వాడి, బయటకు పారవేసే వాటిని వాడాలని, వాటిని రహదారులపై పారవేయకుండా రహదారికి ఇరువైపులా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తకుండీలో వేసి, పర్యావరణ పరిరక్షణతోపాటు, మున్సిపల్ దిగువస్థాయి ఉద్యోగులకు సహకరించిన వారవుతారని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు శ్రీకాకుళం సుందరనగరంలా కనపడాలన్నారు. అనంతరం గుడ్డ సంచులను పాత బస్ స్టాండ్ కూడలి వద్ద విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ చేతుల మీదుగా పాదచారులకు సంచులను అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ , మదర్స్ లవ్ ఫౌండేషన్ సభ్యులు, జీఈవో (గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ) సభ్యురాలు సంతోషిణి, పొడుగు.చరణ్ , వాన. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటర్లదే కీలకపాత్ర - తహశీల్దార్ సుదర్శన రావు



**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్:**
ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఓటర్లదే కీలకపాత్ర అని తహశీల్దార్ సుదర్శన రావు చెప్పారు. నెల్లిమర్ల బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటరు సూరీదమ్మ, అప్పయ్యమ్మ, పోలిపల్లి తదితరులను సత్కరించారు. అలాగే ఉత్తమ విధులను నిర్వహించిన బిఎల్ ఓలు ఉషా కిరణ్మయి, వెంకటలక్ష్మి, సూర్యనారాయణ, దివ్య, మీరాఖాన్ షేక్, ఆపరేటర్లు మహేష్, భాస్కర్ రావుని సత్కరించారు. ఓటర్లను చైతన్యపరుస్తూ పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 17,18 సంవత్సరాల నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బిఎల్ఓ లుగా అవార్డు పొందిన హైమావతి, శ్రీనివాసరావు ని అధికారులు అభినందించారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ రాజు, సబ్ రిజిస్ట్రార్ కె రాజు, ఈఓపీఆర్ డి శంకర్ జగన్నాథం, మండల పరిషత్ కార్యాలయం ఏఓ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పారిశ్రామిక మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి



**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్:**
విద్యార్థులు పారిశ్రామిక మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని ఇఎండిపి జిల్లా మేనేజర్ నరేష్ సూచించారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం ఉన్నత పాఠశాలలో శనివారం పారిశ్రామిక వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. భౌతిక శాస్త్ర పాఠశాల ఉపాధ్యాయులు పి సంజయ్ విద్యార్థులకు సెషన్ టూను నిర్వహించారు. నరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పారిశ్రామిక మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం వేణుగోపాలరావు, రిసోర్స్ పర్సన్ సత్యప్రకాష్ పాల్గొన్నారు.

## ఓటు పౌరిని హక్కు, ఎమ్మార్వో అజూ రఫీ జాన్.! -సోమలింగాపురం లో 15 ఓటర్ల దినోత్సవం.!

**మెరక ముడిదాం జనవరి 25 మేజర్ న్యూస్**
ఓటు హక్కు పొందడం ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కు గా భావించాలని ఎమ్మార్వో ఆజూ రఫీ జాన్ అన్నారు. శనివారం 15 వ జాతీయ ఓటరు దినోత్సవంను ఎమ్మార్వో సోమలింగాపురం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వహించారు. తరవాత ఆటల పోటీలు నిర్వహించి, పోటీలలోపాల్గొన్న విద్యార్థులకు బహుమతులును ఎమ్మార్వో చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ తో పాటు ఆర్. ఐ నాగమణి, మండల డిప్యూటీ తహసీల్దార్ భాస్కరరావు, సర్వే డిటి ఆర్ కె నాయుడు మండల సర్వేయర్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.






## అన్యాక్రాంతమైన సిబిసిఎన్ సి ఆస్తులపై సి బి సి ఐ డి విచారణ చేపట్టాలి :ట్రస్టు చైర్మన్ అర్ ఎస్ జాన్



**విజయనగరం టౌన్ , జనవరి 25, మేజర్ న్యూస్ :**
అన్యాక్రాంతమైన సిబి సి ఎన్ సి ఆస్తుల పై సిబిసి ఐ డి తో విచారణ చేపట్టాలని ట్రస్టు చైర్మన్ అర్ ఎస్ జాన్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ ఎం బి చర్చి లో 70 వ సర్వ జన నీ మహా సభ నిర్వహించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో రిజిస్టర్ కాబడి కోర్టు ద్వారా గుర్తింపు పొందిన ఎం ఎ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న వారంతా ఏక గ్రీవ తీర్మానం చేశారు. బ్రిటిష్ వారి ఏలుబడిలో గ్రేట్ బ్రిటన్ జెండా రెపరెపలాడిన రోజులవి. ఆ సమయంలో మద్రాస్ రెసిడెన్సీ స్టేట్లు తెలుగు తమిళ ఒరియా ప్రాంతాల భాషా ప్రజలు సంయుక్తంగా బ్రిటిష్ వారిచే పరిపాలింప పడుతున్న రోజులవి అప్పటికే అమెరికన్ బాప్టిస్టులు ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు స్థాపరంగా ఏర్పరచుకొని 1835 సంవత్సరంలో రామాయపట్నం పరిసర ప్రాంతాలలో పరిచర్యలు కొనసాగిస్తున్న శుభదినాల అటువంటి సమయంలో సిపిఎం మిషన్ సోంపేట నుండి అవనిగడ్డ వరకు అనేక బాప్టిస్ట్ సంఘాలను అనేక ఆస్తులను సంపాదించింది మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత సిపిఎం ఆస్తులను 1975 మద్రాస్ హైకోర్టు తీర్పు ద్వారా సిబిసిఎంసి ట్రస్ట్ అసోసి యేషన్ వారికి బద్రాయించడం జరిగింది అన్నారు ఈ విధంగా సిబిసిఎన్ సి కి దాఖలు చేయబడిన ఆస్తులు 1979 వరకు ఎటువంటి వివాదం లేకుండా కొనసాగింపబడ్డాయని తెలిపారు తదనంతరం ఐక్యతను కోల్పోయి సంస్థ ఔన్నత్యాన్ని నీరుగార్చడం జరిగింది ప్రస్తుతం ఈ పరిస్థితిని స్వార్థపరులైన బాప్టిస్ట్ వారు , బాప్టిస్ట్ నేతలు వారికి అనుకూలంగా వినియోగించుకుంటూ సిపిసిఎల్సి ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు కావున ఆస్తులను పరిరక్షించడం అందరి బాధ్యతని ఇందుకోసం ఎంతటి పోరాటాల కైనా తామంత సిద్ధమని ప్రకటించారు ఈ సమావేశంలో టి.ఆనంద రావు, జామి శరత్,కుమార్, వై . ప్రభాకర్, బాల చందర్,ఎం రాజకార్ తదితరులు పాల్గొన్నారు

## మునగపాకలో జాతీయ ఓటర్ల దినోత్సవం







**మునగపాక జనవరి 25 మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన మునగపాకలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే శనివారం ర్యాలీ నిర్వహించారు, స్థానిక ఎంపీడీవో ఎం ఉషారాణి, మండల డిప్యూటీ తహసిల్దార్ వి శేషుబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఓటర్లదే కీలకపాత్రనని అన్నారు, పలు నినాదాలతో మండల కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్డు, పుర వీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి పడాల్, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, ఏవో టీవీఎస్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్,నాగేశ్వరరావు, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ పద్మ,వి రవి,రాజు,చైతన్య,ప్రకాష్,వెంకటేష్, వీఆర్ఏలు ఎల్ శాంతి, రాజు, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రతినిధులు,ప్రియదర్శన్ స్కూల్,కరస్పాండెంట్ వేగు వీరు నాయుడు మాస్టారు,తదితరులు పాల్గొన్నారు

## సమర్థవంతమైన అధికారులుగా అవార్డు అందుకున్న జిల్లా ఎస్పీ , బెటాలియన్ కమాండెంట్





**విజయనగరం క్రైం , జనవరి 25, మేజర్ న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను రాష్ట్ర ఎన్నికల కమీషనరు 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ - 2024' అవార్డులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఎపిఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి మాలిక గార్గ్ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్, ఐఎఎస్ చేతుల మీదుగా జనవరి 25న విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో అందుకున్నారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా ఎస్పీగా పని చేస్తున్న వకుల్ జిందల్ 2024 సం.లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో బాపట్ల జిల్లా ఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఎన్నికల్లో ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకంగా 'సమర్థ' అనే మొబైల్ యాప్ ను ప్రత్యేకంగా రూపొందించి, ఎన్నికల నిబంధనలు సక్రమంగా అమలయ్యే విధంగాను, ఎన్ఫోర్సుమెంటు కేసులు నమోదు చేసి, రాష్ట్ర స్థాయిలో అప్పటి ఎన్నికల కమీషనరు నుండి ప్రశంసలు పొందారు. అదే విధంగా ప్రస్తుతం విజయనగరం ఎపిఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్గా పని చేస్తున్న మాలిక గార్గ్ పల్నాడు జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా, ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో పల్నాడు జిల్లాలో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడంతో అర్ధంతరంగా అప్పటి ఎస్పీని ఎన్నికల కమీషనరు బదిలీ చేయడంతో, పల్నాడు జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే జిల్లాలో అన్ని పోలీసు స్టేషనులను సందర్శించి, ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు చేపట్టి, ఎన్నికలు ప్రశాంతయుత వాతావరణంలో ముగిసే విధంగా సమర్థవంతంగా పని చేసి, ప్రజలు, అధికారుల మన్ననలు పొందారు. సార్వత్రిక ఎన్నికలు 2024లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులను రాష్ట్ర ఎన్నికల ముఖ్య కార్యనిర్వహణాధికారి వివేక్ యాదవ్ ఎంపిక చేసి, వారి సేవలను కొనియాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ 2024' గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కమాండెంట్ మాలిక గార్గ లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ అవార్డులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల మాజీ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్, అవార్డుకు ఎంపికైన పలువురు ఐఎఎస్ , ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.




## 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

**మునగపాక జనవరి 25 మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన మునగపాక గౌతమి పఠన మందిరం స్వర్ణోత్సవాల్లో భాగంగా, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, శనివారం సుమారు 100 అడుగుల పైన జాతీయ జెండాను అవస్కరించి విద్యార్థులచే పురవీధుల్లో ఊరేగించారు, భారత్ మాతాకీ జై అంటూ పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి గణపతి అచ్చం నాయుడు , వెలగ శ్రీనివాసరావు, మారిసెట్టి అప్పారావు, దాడి శివ, ఆడారి కాశి బాబు, కోనపల్లి రామ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వేలో తప్పులు దొర్లితే సంబంధిత అధికారులదే బాధ్యత తహసిల్దార్ వెంకటరమణ

**రావికమతం జనవరి 25 మేజర్ న్యూస్ :**
మండలంలో దొండపూడి లో నిర్వహించనున్న భూముల రీ సర్వేలో తప్పులు దొర్లితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. రీ సర్వే పై ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు పై శనివారం తాసిల్దార్ కార్యాలయంలో సర్వే రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రీ సర్వే లో లెక్కకు మించి తప్పులు చోటుచేసుకున్న విషయం తెలిసిందన్నారు. ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రభుత్వం రి సర్వే కి సంబంధించి మార్గదర్శక సూత్రాలను పంపించిందని తెలిపారు. వీటిపై పూర్తిగా అవగాహన పెంపొందించుకొని సర్వే చేయాలన్నారు గ్రామాన్ని 10 యూనిట్లుగా విభజించి ఒకొక్క టీముకు నలుగురు సిబ్బందిని నియమించిన విషయం తెలిసిందే అన్నారు. ఏ యూనిట్లో తప్పులు జరిగితే సంబంధిత యూనిట్కు చెందిన సిబ్బందిపై వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటి నానాజీ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మానవహారం.






**గుమ్మలక్ష్మీపురం జనవరి 25, (మేజర్ న్యూస్).**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అని ఈ మేరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటుతోనే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. అనంతరం ఎల్విన్ పేట జంక్షన్ లో మానవహారంగా ఏర్పడి ప్రజలకు ఓటు అనే ఆయుధాన్ని అవగాహన పరచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామయ్య, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ప్రతినిధి, చరిత్ర అధ్యాపకురాలు, శ్రీవాణి, అధ్యాపకులు కల్పన, స్వరూప, తులసి, శాంత, చిన్నారావు, సత్య రావు, సింహాచలం కృష్ణారావు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## పెదబూరాడపేటలో జనసేనలోకి 50 కుటుంబాల చేరిక



**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్:**
నెల్లిమర్ల మండలం పెదబూరాడపేటలో 50 కుటుంబాలు వైసిపి వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. భోగాపురం మండలం ముంజేరు జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే లోకం నాగమాధవి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన నెల్లిమర్ల మండల కన్వీనర్ కరుమజ్జి గోవిందరావు ఆధ్వర్యంలో ఎం మోహన్, ఎం హరినాథ్, జి వెంకటరమణ, ఎన్ ప్రసాద్, డి నవీన్, డి రామునాయుడు, కర్రి అప్పలనాయుడు, కోట్ల అప్పలనాయుడు, కోట్ల సన్యాసి నాయుడు, పార్వతి, రాజ్యలక్ష్మి తదితర కుటుంబాలు జనసేనలో చేరాయి. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నామని వారు చెప్పారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటానని చెప్పారు.

# ఉపాధి హామీ పనులు చేయకుండానే బోర్డులు ఏర్పాటు.

## -అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే. గంగు నాయుడు.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 25, (మేజర్ న్యూస్).**

జియ్యమ్మ వలస మండలం లో ఉపాధి పనులు చేసిన చోట బోర్డ్ లు ఏర్పాటు చేయడానికి 42లక్షల 66వేల రూపాయిలు కేటాయిస్తే బోర్డ్ లు బోర్డ్ లు ఏర్పాటు చేయకుండానే లక్షల రూపాయిల బిల్లులు చేసి ఫీల్డ్ సిబ్బంది దగ్గర నుండి మండల ఉపాధి అదికారులు వరకు అక్రమాలకు పాల్పడ్డారని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు అన్నారు. ఆదివారం జియ్యమ్మవలస మండల కేంద్రములో మండల కార్యదర్శి కె. సీతారాం, కమిటీ సభ్యులు బి.మోహన్ రావు తో కలసి విలేఖర్లు తో మాట్లాడారు. ఉపాధి పనులు చేసిన చోట తప్పనిసరిగా బోర్డ్ లు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వము చెబుతుందని, అందుకు కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని కానీ ఉపాధి సిబ్బంది ఎక్కడా బోర్డ్ లు ఏర్పాటు చేయటం లేదని పాత బోర్డ్ లనే చూపించి కొత్తగా బోర్డ్ లు ఏర్పాటు చేసినట్లు డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. అలా జియ్యమ్మ వలస మండలం లో సుమారు8.10 లక్షలు రూపాయిలు బోర్డ్ లు ఏర్పాటు చేయకుండా తిసివేసినట్లు రికార్డులు చెబతున్నాయని అన్నారు. కానీ బోర్డ్ లు ఎక్కడా ఏర్పాటు చేయలేదని అన్నారు.మక్కువ మండలం లో కూడా బోర్డ్ లు ఏర్పాటు చేయకుండా తీసి వేసినట్లు సోషల్ ఆడిట్ సామాజిక వేదికలో తేలిందని అన్నారు. ఈ మేరకు మక్కువ లో సంబందించిన అదికారులు కు రికవరీ పెట్టినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, మరి జియ్యమ్మవలస మండలము లో శుక్రవారం జరిగిన పబ్లిక్ హీరింగ్ లో ఆటువంటి చర్చ రాలేదని తీసిన డబ్బులు కు ఎక్కడా బోర్డ్ లు కనిపించడం లేదని అన్నారు. ఉదాహరణకు దంగబద్ర పంచాయితీ లో 36 వేల రూపాయలు తో బోర్డ్ లు ఏర్పాటు చేసినట్టు, డబ్బు ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీకాంత్ పేరున తీశారని దంగభద్ర లో బోర్డ్ లు ఏర్పాటు చేయలేదని అన్నారు. మండలం లో 31 పంచాయితీ లుకు గాను 27 పంచాయతీల్లో రూ. 8.10 లక్షల తీసేస్తే బోర్డ్ లు ఏర్పాటు చేయక పోతే మండలం లో సోషల్ ఆడిట్ ఎలా చేశారని ప్రశ్నించారు. అసలు సోషల్ ఆడిట్ ఒక నాటకం అని అన్నారు. కోట్ల రూపాయలు అక్రమాలు జరుగుతుంటే వేలాల్లో ఫీల్డ్ సిబ్బంది తో రికవరీ కట్టించి తూ, తూ మంత్రంగా ఆడిట్ చేస్తున్నారని అన్నారు. అసలు చేయని పనికి బిల్లులు చేయటం ఏమిటి తరువాత రికవరీ కట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. తినేయడానికే పని చెయ్యకుండా బిల్లులు చేస్తున్నారని బిల్లు మంజూరు చేసినప్పుడు పని చేసినది లేనిదీ సాంకేతిక సిబ్బందికి,కార్యనిర్వహక సిబ్బందికి తెలియదా కళ్ళు మూసుకొని బిల్లులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయని పనికి బిల్లు చెల్లించిన అదికారులు అందరిపైనా చర్యలు తీసుకోవాలి అని డిమాండు చేశారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా మొత్తం ఎన్ని పనులకు ఎన్ని బోర్డ్ లు ఏర్పాటు చేశారు, ఎంత డబ్బు మంజూరు అయ్యిందీ, ఎంత డబ్బు బిల్లు చేశారు అనే వివరాలు వెంటనే జిల్లా అదికారులు పత్రికా ముఖంగా తెలియ చేయాలనీ, లేక పోతే జిల్లా మొత్తం ఇలాగే అక్రమాలు జరిగినట్లు అనుకోవలసివస్తుందని ఆన్నారు. జియ్యమ్మ వలస మండలంలో బోర్డ్ లు ఏర్పాటు కోసం చేసిన బిల్లులు పై సమగ్ర దర్యాప్తు జరిపించి ఫీల్డ్ సిబ్బందే కాకుండా మండల ఉపాధి అదికారులు పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండు చేశారు. లేక పోతే భవిష్యత్ లో ప్రజలందరినీ కదిలించి పెద్ద ఎత్తున పోరాడతామని హెచ్చరించారు. జియమ్మ వలస లో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగు నాయుడు

# ఓటు హక్కు పై ప్రతి ఒక్కరూ అవగాహన పరుచుకోవాలి.

## -డిప్యూటీ తాసిల్దార్ శేఖర





**గుమ్మలక్ష్మీపురం. జనవరి 25, (మేజర్ న్యూస్).**

ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పాటు చేసుకొని ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని గుమ్మలక్ష్మీపురం డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శేకరం అన్నారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం బస్టాండ్ నుండి ఎల్విన్ పేట సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ చేపడుతూ, ఓటు హక్కుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు హక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మ లక్ష్మీపురం సర్పంచ్ బి. గౌరీ శంకర్రావు, తదితరులు ఉన్నారు గుమ్మ లక్ష్మీపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ.

# హైదారాబాద్ బాలమిత్ర ఫౌండేషన్ వితరణ.!

## -కస్తూరిబా ప్రిన్సిపాల్ గౌసియా బేగం చేతుల మీదగా పంపిణీ.!




**మెరకముడిదాం జనవరి 25 మేజర్ న్యూస్**

. బాలమిత్ర ఫౌండేషన్ హైదరాబాద్ వారు మెరకముడిదాం కస్తూరిబా పాఠశాలలో 10 వ తరగతి చదువు తున్న విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రిన్స్ పాల్ గౌసియా బేగం చేతుల మీదగా అందించారు. బాలమిత్ర ఫౌండేషన్ వారికి పాఠశాల ప్రిన్సిపాల్ గౌసియా బేగం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు, బాలమిత్ర ఫౌండేషన్ సభ్యులు శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ గౌసియా బేగం పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందిపనితీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా సచివాలయ డివిజనల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి





**గొలుగొండ మండలం జనవరి 25 మేజర్ న్యూస్**

గొలుగొండ మండల ంలో మండలపరిషత్ కార్యాలయంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న 20 సచివాలయ సిబ్బందితో ఎంపీడీఓ మేరీ రోజ్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ప్రోగ్రెస్ లో గొలుగొండ మండలం వెనుకబడి ఉందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. సిబ్బంది పనితీరు లో మార్పు రాకపోతే మెమోలు ఇవ్వడం జరుగుతుందని దాని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అప్పజెప్పిన డ్యూటీని సక్రంగా నిర్వహించాలని ఆమె తెలిపారు..ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి శ్రీనివాస్ , 27 గ్రామపంచాయతీ కార్యదర్శులు ,20 గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నుండి రక్షణపై అవగాహన





**పార్వతీపురం, జనవరి 25, మేజర్ న్యూస్ :**

గ్యాస్, ఎలక్ట్రికల్ ద్వారా వాహనాలల్లో, బస్సులలో జరిగే అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, మంటలను అర్పడంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వాహన చోదకులు వాహనం డ్రైవింగ్ చేసేటప్పుడు మెలకువలు పాటించాలని సూచించారు. ప్రతి స్కూల్ బస్ లో తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలను నివారించే యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని, మంటలను ఆర్పే యంత్రంలను తప్పనిసరిగా రెన్యువల్ చేయించాలని పేర్కొన్నారు. అనుకోని ఘటనలో వాహనముల నుండి మంటలు వస్తే, మంటలను ఎలా ఆర్పాలో డ్రైవర్లకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. సుమారు 350 మంది స్కూల్ బస్సు, స్కూల్ ఆటో డ్రైవర్స్, సిసి బస్సు, స్టేజి క్యారేజ్ బస్సు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పొరబాటున జరిగే ప్రమాదాల నుంచి క్షతగాత్రులను రక్షించి వారికి నిస్వార్థ%శీ%గా సేవ చేసే వారికి(గుడ్ సమారిటన్) ప్రభుత్వం రూ: 5 వేల నగదు బహుమతి అందిస్తుందని అయన తెలిపారు.వాహన డ్రైవర్లకు ఆరోగ్యం, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు,అధిక ప్రయాణికులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, ఓవర్ స్పీడ్ యితర రహదారి భద్రతపై అవగాహన నిరహించారు. స్కూల్ బస్సు డ్రైవర్లు, స్కూల్ పిల్లలను తరలించే వాహన డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. స్కూల్ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం వాహన చోదకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శశి కుమార్, జి.సత్యనారాయణ, యన్.రమేష్ కుమార్, బి కాశిరాం నాయక్, ఎ.వర ప్రసాద్, సహాయ ఇందన శకట తనిఖీదారులు, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ సాయి రెడ్డి అక్రమాలపై స్వయంగా ఫిర్యాదు చేస్తా. రాజీనామా పెద్ద డ్రామ.

## -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సంచలన వ్యాఖ్యలు.



**నర్సీపట్నం జనవరి 25 మేజర్ న్యూస్**

రాజీనామా అంటే తప్పించుకునేందుకు విజయసాయిరెడ్డి ప్రయత్నిస్తున్నారని, మాజీ సీఎం జగన్‌తో కలిసి డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ సాయి రెడ్డి రాజీనామా పై శనివారం నర్సీపట్నం తన నివాసంలో చింతకల విజయ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పార్టీ భూస్థాపితం అవుతుందనే సంకేతం విజయ్ సాయి రెడ్డి రాజీనామేనని , భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలు వైసీపీని వదిలిపెట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు.విజయసాయిరెడ్డి చేసిన అక్రమాలపై తానే స్వయంగా పిర్యాదు చేస్తానని, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థం ఘటన నుంచి అనేక అన్యాయాలు జరిగాయనిఆరోపించారు. చంద్రబాబును రామతీర్థానికి వెళ్లకుండా అడ్డుకున్నప్పటి సంఘటనను ప్రస్తావిస్తూ, అప్పటి దారుణాలకు బాధ్యులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ఆశోక్ గజపతిరాజు ఆస్తులను కాజేయడం కోసం సింహాచలం దేవస్థానం చైర్మన్‌గా వేరే వ్యక్తిని నియమించారని, ఆస్తుల కోసం హింసించిన వ్యక్తి విజయసాయిరెడ్డేనని ఆరోపించారు. శనివారాలు వస్తే ఏ ఇల్లు పగలగొడతారో, ఏ కంపెనీ నుంచి డబ్బులు డిమాండ్ చేస్తారో అనే భయాందోళనలు ప్రజల్లో పెరిగాయని అన్నారు.దసపల్లా ఆస్తుల కబ్జా, వాల్తేర్ క్లబ్ సంఘటనలు విశాఖ ప్రజలు మరిచిపోలేరని, కోవిడ్ సమయంలో నలంద కిషోర్‌ను ఇబ్బంది పెట్టిన విషయం కేవలం ఉదాహరణ మాత్రమేనని అన్నారు. టీడీపీ నాయకులు కళా వెంకటరావు, ఆచ్చెన్నాయుడులను అన్యాయంగా అరెస్టు చేయించారని, పార్టీ నాయకులను టార్గెట్ చేశారని పేర్కొన్నారు.రుషికొండ నిర్మాణాల్లో విజయసాయిరెడ్డి పాత్ర ఉందని, తన కూతురునే సీ పోర్ట్ అనే సంస్థ యజమానిగా పెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ చర్యలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం విజయసాయిరెడ్డి ముందుకు నెట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులపై అనేక కేసులు పెట్టించారని, కానీ తమ పార్టీ నాయకులు ధైర్యంగా ప్రతిఘటించారని చెప్పారు. వైసీపీ నాయకులు చేసిన ప్రతి అక్రమంపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# లక్ష ప్రమిదల దీపారాధన కరపత్రాలు విడుదల చేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్.



**నర్సీపట్నం జనవరి 25 మేజర్ న్యూస్ :**

నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంగరంగ వైభవంగా 23వ లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం కమిటీ ఘనంగా నిర్వహిస్తుంది .ఈ సందర్భంగా కరపత్రాలను మరియు పోస్టర్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు ఆవిష్కరించారు. ఈ మహోత్సవం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని 2025 ఫిబ్రవరి 8వ తేదీ, శనివారం నాడు నర్సీపట్నం శ్రీ షిరిడిసాయి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడుతోంది. ఉదయం గం. 5:15 నిమిషాలకు కాకడ హారతితో ప్రారంభమవుతుంది. అనంతరం గం. 6:30 నిమిషాలకు నిత్యపూజ, నిత్య హెూమం జరుగును. గం. 8:00 నిమిషాలకు బాబాగారి అభిషేకాలు నిర్వహించబడతాయి. అభిషేకానికి ముందుగానే భక్తులు తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సినదిగా ఆలయ కమిటీ సూచించింది. మధ్యాహ్నం 12:00 గంటలకు హారతితో పాటుగా అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారుసాయంత్రం 5:00 గంటలకు ఎన్.టి.ఆర్. మినీ స్టేడియంలో లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం ఘనంగా జరుగుతుంది. దీపారాధనను శాసనసభ్యాధ్యక్షులు సి.హెచ్. అయ్యన్నపాత్రుడు మరియు శ్రీమతి పద్మావతి దంపతులు ప్రారంభిస్తారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , శ్రీమతి సువర్ణ దంపతులు మరియు 25వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ , శ్రీమతి దివ్యశ్రీ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు .భక్తులు తమ సంతృప్తి కోసం దీపాలను వెలిగించడానికి కొవ్వొత్తులు మరియు అగ్గిపెట్టెలు తీసుకురావలసిందిగా కోరారు. దీపారాధన అనంతరం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ, సాయిచాలీసా పారాయణ, భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. రాత్రి 9:00 గంటలకు శేజ్ హారతి సమర్పించి కార్యక్రమం ముగుస్తుంది అని అన్నారు.

# ఎస్సీ కాలనీ అభివృద్ధిపై చిన్నచూపు చూస్తున్న నాయకులు. అధికారులు.

## -పంచాయతీ నిధులు దుర్వినియోగంపై అనుమానాలు

## -మధుము తవ్వేసి నాలుగు నెలలు పైగా వదిలేసిన వైనం.





**-నర్సీపట్నం జనవరి 25 మేజర్ న్యూస్‌బీ**




నర్సీపట్నం మండలం వేములపూడి మేజర్ పంచాయతీ లో నాయకులు అధికారులు కుమ్మక్కై పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని అనుమానం వ్యక్తం అవుతుంది పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేసి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. మండల పరిషత్ నుంచి మరియు 15 ఫైనాన్స్ నుండి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు కాగా పంచాయతీలకు రోడ్లు స్మశానాలు . కల్వర్టులు. డ్రైనేజీలు. రిపేర్ వర్క్ లకు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఇటీవల కాలంలో భారీగా నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ నిధులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారు ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వేములపూడిలో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది ఎస్సీ కాలనీ పై చిన్న చూపు చూస్తూ ఒక్క వర్క్ కూడా చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత వేములపూడిలో గ్రామపంచాయతీకి సర్పంచ్ రిజర్వేషన్ కాగా నాయకులు ఇళ్లల్లో పని చేసుకుండే వ్యక్తిని సర్పంచ్ గా నియమించి పెత్తందారులు అధికారం చేలా ఇస్తూ ఎస్సీ కాలనీ పై చిన్న చూపు చూస్తున్నారు . ఎస్సీ కాలనీకి కనీసం అభివృద్ధి అంటే ఏంటో తెలియకుండా చేశారు. విద్యుత్తు బలుపులు వేయకపోవడంతోఎస్సీ కాలనీ మొత్తం అంధకారంలో ఉండేటట్లు చేస్తున్నారు నాలుగు నెలల క్రితం ఎస్సీ కాలనీలో మధుము తవ్వే వదిలేశారు. మహిళలు పెద్దలు వాహనాలు రాకపోకులకు పూర్తిగా అంతరాయం ఏర్పడడంతో వృద్ధులు కాలువలో పడి దెబ్బలు తగిలిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మహిళలు మంచినీరు తెచ్చుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. మధుము వెయ్యండి మహాప్రభు అన మొరపెట్టుకున్న పట్టించుకుంటే నాథుడే లేడు ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా లేనప్పటికీ వేములపూడిలో మాత్రం అధికారులు నాయకులు, కుమ్మక్కై కాలనీపై చిన్న చూపు చూస్తున్నారని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సెక్రెటరీ ఎంపీడీవో ఆఫీసు స్పెషల్ ఆఫీసర్ గాని కనీసం పట్టించుకుండే పరిస్థితి కనబడలేదు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకుండే నాథుడే లేడు. వేముల పూడిలో మాజీ ఎమ్మెల్యే ముత్యాల పాప కుటుంబ సభ్యులు రాజకీయంగా బలంగా ఉండడంతో వారిని ఎవరు అడిగే సాహసం చేయలేకపోతున్నారు. వారి వద్దకు వెళ్లి మొరపెట్టుకున్న పట్టించుకోరని కాలనీలో ఉన్న యువకులు తమ బాధను వ్యక్తపరుస్తున్నారు . ఓట్లు వేయించుకునేటప్పుడు మంచిగా ఉంటూ గెలిచిన తర్వాత కనీసం పట్టించుకునే పరిస్థితి కనపడలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వేములపూడి గ్రామపంచాయతీలో మెజార్టీ సభ్యులు టిడిపి పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికీ సొంత పార్టీ వారిని కూడా పట్టించుకోకపోవడం దారుణమైన పరిస్థితిగా కనబడుతుంది. రాజ్యాంగం ఇచ్చిన అధికారం ప్రకారం పంచాయతీ లో ఎస్సీ కాలనీ అభివృద్ధికి నిధులు ఇస్తున్నప్పటికీ ఆ నిధులు వేరో దగ్గర ఖర్చుపెట్టి కాలనీని చిన్నచూపు చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణను. ఎంపీడీవో ఆఫీసు సిబ్బందిని కాలనీ దుస్థితి గురించి వివరించగా మా చేతిలో ఏమీ లేదని అంత ఉపసర్పంచ్ చేతుల్లోనే ఉందని తెలియజేశారు . వేములపూడి పై ప్రత్యేక అభిమానంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినప్పటికీ ఎస్సీ కాలనీలో అభివృద్ధి జాడ కనబడలేదు స్పీకర్ . కలెక్టర్ గ్రామపంచాయతీ పై దృష్టి పెట్టి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.




# "అభివృద్ధి భాగస్వామ్యం" అనే అంశంపై "వాకథాన్"

**విశాఖపట్నం, జనవరి 25 మేజర్ న్యూస్ :**

దాన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఒక సామాజిక అంశంపై వాకథాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతూ వస్తుంది. అందులో భాగంగా ధాన్ వైజాగ్ రీజియన్ ఆధ్వర్యంలో ఈరోజు "అభివృద్ధి భాగస్వామ్యం" అనే అంశంపై "వాకథాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు సైబర్ సెక్యూరిటీ మొదలైన అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది. 1400 మంది కళంజియ మహిళలు సబ్మెరైన్ సెంటర్ నుండి ప్రదర్శనగా , వుడా పార్క్ ఎంజీఆర్ గౌండ్ ప్రాంగణానికి చేరుకున్నారు, ఈ ర్యాలీని 18వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గొలగాని మంగవేణిగారు మరియు జీవీఎంసీ 19వ వార్డు స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ నూకరత్నం గారు జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం ఎంజీఆర్ గ్రౌండ్ నందు సభ నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వైజాగ్ రూరల్ రీజియన్ కో.ఆర్డినేటర్ శ్రీ రామ్ కుమార్ స్వాగత ఉపన్యాసం చెయ్యగా, అర్బన్ %డ% కోస్టల్ రీజనల్ కో.ఆర్డినేటర్ శ్రీమతి ధనలక్ష్మి వాకథాన్ ఉద్దేశ్యాన్ని తెలియజేసారు.అదే విధంగా కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన రెడింగ్టన్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవీఎంసీ యూసిడి పి.డి శ్రీమతి సత్యవేణి గారు మాట్లాడుతూ, కళంజియ మహిళలంతా ఎంతో క్రమశిక్షణగా తమ ఆర్థిక అభివృద్ధి కొరకు మాత్రమే కాకుండా , సామాజిక అవగాహనతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గర్వంగా ఉందని అభినందనలు తెలియజేశారు, అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణకు మహిళలంతా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు, మరో ముఖ్య అతిథి, బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ అఫీస్ సీనియర్ మేనేజర్ శ్రీ మురళీ గారు మాట్లాడుతూ కళంజియం ఆర్థిక కార్యక్రమాలతో పాటు, ఆరోగ్య, జీవనోపాధి మరియు విద్యా కార్యక్రమాలలో సైతం ముందు పీఠిన నిలవడం గొప్పవిషయం అని కొనియాడారు. గత 20 ఏళ్లుగా ధాన్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి హాజరైన మరో అతిథి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ భవానీ ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈరోజుల్లో సైబర్ నేరాలు చాలా పెరిగాయని వాటి బారినపడి ఎంతో మంది నష్టపోతున్నారని దానిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, దానికి మీ సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ లక్ష్మణరావుగారు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్ గుప్తా గారు, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ హెడ్ నిచెర్ల జానిగారు మరియు క్యూర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీ లోకేష్ గారు మరియు వివిధ సమాఖ్యల నాయకులు శ్రీమతి వెంకట రత్నం, గౌరి, దివ్య,సబిదా, ఉమా మహేశ్వరీ గారు ప్రసంగించారు మరియు అధిక సంఖ్యలో కళంజియ పొదుపు సంఘాల సభ్యులు,ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఓటర్స్ దినోత్సవం-విద్యార్థులు ర్యాలీ




**లనక్కపల్లి( మేజర్ న్యూస్)**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం లో నక్కపల్లి కేంద్రంగా పట్నంలోని తాసిల్దార్ ఆర్ నరసింహుమూర్తి ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలోని శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,ఎలక్షన్ డీటీలు నారాయణరావు, అన్నాజీరావు, ఇన్చార్జి ఆర్ఐ కన్నబాబు, ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, వీఆర్వో కామరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు, స్కూల్ చైర్మన్ శ్రీను, కోసూరి శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ ఓటర్ల దినోత్సవయ పలువురికి కార్డులు పంపిణీ..!





**నక్కపల్లి, ( మేజర్ న్యూస్)**

జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో నక్కపల్లి కేంద్రంగా శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ సనపల సుధాసాగర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి సారధ్యంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పట్నంలోని ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు పై అవగాహన కలిగించే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి ,ఎండిఓ దెందుకూరు సీతారామరాజులు మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజకీయ వ్యవస్థను నిలబెట్టేందుకు ఓటు అనే ఆయుధం చాలా ప్రాముఖ్యత కలిగినదని, అది ఏమాత్రం సక్రమమైన రీతిలో ఉపయోగించుకోకపోతే ఎంతో నష్టం వాటిల్లుతుందని, అందుకే ఆ హక్కు ను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగపరచుకోవాలని కోరారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఓటు ఈ దేశ దిశ దశ లను మార్చేస్తాదని, అందుకే ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆ విధంగా వినియోగించుకోవడం వల్ల దేశానికి, మన ప్రాంతానికి ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందితే ఎంతో ఉపయోగ ఉంటుందని, ఒక ఓటు ఎన్నో మార్పులు తీసుకొస్తాదని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజనులైన దేవవరపు కొండలరావు, నున్న సుబ్రమణ్యం, అడ్డూరి ఈశ్వరరావు లను ఎలక్షన్ డిటి నారాయణరావు, ఇన్చార్జ్ ఆరై కన్నబాబు ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 11మంది ఓటు హక్కు కలిగిన యువకులకు ఓటు కార్డులను అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్ల చేతుల మీదుగా బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ శ్రీను, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు, బీసీ నాయకులు కోసూరు శ్రీను, వీఆర్వో కామరాజు, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మూర్తి, పివిపి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది సురేష్ ,గణేష్ లతో పాటు పలువురు రెవిన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్వచ్ఛ దివాస్



**నక్కపల్లి( మేజర్ న్యూస్)**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పరివేక్షణలో నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి మూర్తి సారధ్యంలో నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణము చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో పేరుకుపోయిన చెత్తను మండల స్థాయి అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని శుభ్రం చేశారు ఆ ప్రాంతమంతా క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆశించిన మేరకు ప్రతి గ్రామం స్వచ్ఛ దివాస్- స్వచ్ఛ్ ఆంధ్ర గా ఉండేటట్లు కృషి చేయాలని మన గ్రామాన్ని మనం శుభ్రం చేసుకుందాం అనే విధంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో కార్యదర్శులు పివిపి రాజశేఖర్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం



**నక్కపల్లి:( మేజర్ న్యూస్)**

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా రెవెన్యూ కార్యదర్శులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎలక్షన్ డిటి నారాయణరావు ,డిటి అన్నాజీ రావుల సారధ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞలు ర్యాలీలు పలు పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. పెద్ద తీనార్ల గ్రామంలో వీఆర్వో చిట్టిబాబు సమక్షంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు లతోపాటు గ్రామస్తులు, యువకులు చేతుల మీదుగా వృద్ధులను సన్మానించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.
## -పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ .



**పలాస, జనవరి 25, మేజర్ న్యూస్**

ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పలాస ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలు,సూర్యతేజ జూనియర్,డిగ్రీకళాశాల,విద్యావాహిని కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో పలాస ఆర్టీసీ కాంప్లెంక్ నుంచి కాశీబుగ్గ పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.మానవహారం నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.అనంతరం కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందని ఓటరుగా ముందుగా నమోదు చేసుకొని, అనంతరం ఓటు అనే వజ్రాయిధంతో మంచి పాలన అందించే నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ జీవించడానికి ప్రాణం ఎంత ముఖ్యమో,ప్రజాస్వామ్యానికి ఓటు అంత ముఖ్యమన్నారు.ఓటు విలువను ప్రతీ ఒక్కరూ తెలుసుకొని ఓటు హక్కును వినియోగించుకొని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. ఓటు విలువ తెలిసిన,బలమైన ప్రజాస్వామ్యం కలిగి ఉన్న దేశం భారతదేశం అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్మ పరిరక్షణకు ఓటు విలువ తెలుసుకొని మంచి పాలకులకు ఎన్నుకున్నప్పుడే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని దానిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కళ్యాణచక్రవర్తి, ఎంపిడిఓ వసంతకుమార్,ఎఇఓ సిహెచ్ శ్రీనివాసరావు,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, టిడిపి పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు,బిజెపి నాయకులు వైశ్యరాజు రాజు,పాఠశాల హెచ్ఎం చిన్నంనాయుడు తోపాటు వివిద కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించిన అధికారులు





**పద్మనాభం, జనవరి 25,మేజర్ న్యూస్....**

పద్మనాభం మండలం రేవిడి పంచాయతీకి చెందిన రెడ్డిక పేట లో గత కొద్ది నెలలుగా మురికి కాలువలను ఆక్రమించిన స్థానికులు అవి తొలగించకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లల్లో నుంచి వచ్చిన మురికి నీరు ఎటుపోక ఇబ్బంది అవడంతో స్థానిక మహిళలందరూ ఏకమై స్థానిక తాసిల్దార్ కే ఆనందరావుకు ఫిర్యాదు చేయగా, అతను స్వయంగా వచ్చి పరిశీలించి ఆక్రమించిన మురికి కాలువ స్థలాలను వెంటనే తొలగించమని గ్రామ రెవెన్యూ అధికారికి తెలియజేయడం జరిగినది. అయినప్పటికీ ఆక్రమణదారులు అడ్డుపడటంతో స్థానిక మహిళలందరూ ఏకమై మరల మండల అధికారులను, తాసిల్దారు వారిని కలవగా అతను, పోలీస్ వారి సహకారంతో జెసిబి తో ఆక్రమణలను తొలగించడం జరిగినది. మునుపటి కాలువ ఎలా ఉన్నదో ఆ విధంగానే కాలువ తీయించడం జరిగినది.అనంతరం పంచాయతీ అధికారులను వెంటనే పాత పద్ధతిలో కాలువ ఎలా ఉన్నదో ఆ విధంగానే శాశ్వత నిర్మాణం చేపట్టమని ఆదేశించడమైనది. ఆక్రమణలను తొలగించినందుకు గాను స్థానిక మహిళలందరూ తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎస్బిఐ మెడికల్ కిట్లు వితరణ

**ఆనందపురం జనవరి25 మేజర్ న్యూస్**



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవేర్ గ్రూప్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్ల%శీ%కి వారి సహకారంతో వివిధ సామాగ్రి నీ ఉచితం గా అందచేసారు. సీ ఆర్ఎస్ నిధులు వివిధ సహాయ కార్యక్రమాలకు అందించడంలో భాగంగా ఈ అత్యాధునిక సామగ్రిని అందజేయనున్నట్లు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కే .వెంకట శ్రీధర్ పేర్కొన్నారు.వీటిలో పేషెంట్ వెయిటింగ్ చైర్స్ రెండు, ఆటో క్లేవ్ ఒకటి, బేబీ వార్మార్ 1, ఇంజక్షన్ ట్రాలీ 1, ఆధునిక బీపీ ఆపరెటర్స్ రెండు , ఒక పేషెంట్ టేబుల్ సుమారు 3 లక్షలు విలువ చేసే సామాగ్రిని అంద చేసారు. వీటిని అందచేసిన ఎస్బీఐ వెల్లంకి శాఖ మేనేజర్ కె. వెంకట శ్రీధర్ , అవేర్ సంస్థ చైర్మన్ జి. మాధవన్, అవేర్ ప్రాజెక్టు డైరెక్టర్ పి .వరుణ్ లకు పీ హెచ్ సీ వైద్య అధికారులు డాక్టర్ ఎం గంగు నాయుడు , షహనాజ్ సాధియ, కృష్ణమోహన్ సిబ్బంది , స్థానిక నాయకులు కోరాడ అచ్యుత్ రాంబాబు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ సీనియర్ నాయకులు బ్రహ్మంగారి కుటుంబాన్ని పరామర్శ
### - ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే జోగారావు





**పార్వతీపురం, జనవరి 25, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం పురపాలక సంఘం 7వ వార్డు గిజబ కాలనీకి చెందిన వైసిపి సీనియర్ నాయకులు బ్రహ్మంగారి కుమారుడు (27 ఏళ్లు) అనారోగ్య కారణంగా నిన్న అకాల మరణం చెందిన విషయాన్ని పట్టణ నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నేడు గిజబ కాలనీలో గల బ్రమ్మాజీ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన ఘటనకు చింతిస్తూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడమే కాకుండా అందివచ్చిన కుమారుడు తమకి దూరం కావడంతో విషాద సాగర దుఃఖములో మునిగిపోయిన ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే వాదార్చి వారికి ధైర్యాన్ని కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, కౌన్సిలర్ సభ్యులు రణభేరి చిన్నం నాయుడు, మాజీ ఆత్మ చైర్మన్ యాండ్రాపు తిరుపతిరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.హెచ్.సి శతాబ్ది ఉత్సవాలను పనులను పరిశీలిస్తున్న ఉత్సవాల నోడల్ అధికారి, డిప్యూటీ డి. ఇ. ఓ. సోమేశ్వర రావు





**భీమునిపట్నం, జనవరి 25, మేజర్ న్యూస్ :**

స్థానిక ప్రభుత్వ హైస్కూల్ (జి. హెచ్. సి.) లో ఫిబ్రవరి 1, 2 తేదీ లలో జరగనున్న పూర్వ విద్యార్థుల శత వసంతాల పనులు పరిశీలనకు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉత్సవాల నోడల్ అధికారి, డిప్యూటీ డి. ఇ. ఓ.విచ్చేశారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు నిర్వహిస్తున్న చెస్ పోటీలను తిలకించారు. అనంతరం స్కూల్ పెయింటింగ్ పనులను, పూర్వ విద్యార్థులు చేస్తున్న గ్రౌండ్ లెవెలింగ్, పైలాన్ పనులను పరిశీలించారు. ఉత్సవాల కన్వీనర్ , స్కూల్ హెచ్.ఎం. పి. రమణ, పి. డి. కిషోర్, సహా టీచర్ లతో పూర్వ విద్యార్థుల కమిటీ తో కలిసి పనిచేయాలని సూచించారు. కమిటీ చేస్తున్నపనులకు అభినందించారు. ఈ కార్యక్రమం లో కమిటీ కార్యదర్శి మైలపల్లి లక్ష్మణ రావు, కోశాధికారి పూసర్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఎల్. ఆదినారాయణ, ఏ.సత్యనారాయణ, కె. సన్యాసి నాయుడు, పి. నర్సింగరావు, ఎల్. గణపతి రావు, ఉమ, ఏం. సర్వేశ్వరరావు, స్కూల్ హెచ్. ఏం. రమణ, పి. డి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే అగ్రహారంలో ఘనంగా సీతారాములు తీర్థం.



**కే కోటపాడు, జనవరి 25( మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, కే సంతపాలెం పంచాయతీ శివారు కేకే అగ్రహారం గ్రామంలో శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవాలు జరిపారు. ఉదయం నుంచి భక్తులు తరలి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిపారు. కొల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ తీర్థ మహోత్సవ కార్యక్రమంలో కసిరెడ్డి ముత్యాలు, కోండ్ర రామనాయుడు, కొండ్ర వెంకటరమణ, ఆది రెడ్డి వెంకట రమణ గ్రామ కమిటీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవం




**భీమునిపట్నం, జనవరి 25, మేజర్ న్యూస్ :**

స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను ఎన్నికల యొక్క ఆవశ్యకతను వివరించి అర్హులైన అందరూ ఓటు హక్కు వినియోగించుకొని దేశ పురోగతిలో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పొలిటికల్ సైన్స్ శ్రీమతి కే పార్వతీదేవి గారు అందరి చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ డి ప్రవీణ, డాక్టర్ అప్పలనాయుడు, ఎస్.శ్రీను, ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు , ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ బి ప్రసాద్ రావు, ఇంటర్ షిప్ కోఆర్డినేటర్ వై శ్రీనివాసరావు, అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## బూదరాళ్ల పంచాయతీలో వలసలను
# నివారించలేని ఉపాధి హామీ పథకం
### అంతంత మాత్రం గా ఉపాధి హామీ పనులు
**అరకొర పనులతో సరిపెడుతున్న కొయ్యూరు ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు**



**కొయ్యూరు జనవరి 25 మేజర్ న్యూస్ :**

మండలం లో మారుమూల బూదరాళ్ల యు.చిడిపాలెం,మఠం భీమవరం పంచాయతీలలో వివిధ గ్రామాల నుంచి గిరిజనులు వలస బాట పట్టారు. అతివృష్టి అనావృష్టి కారణంగా వ్యవసాయం గిట్టుబాటు కాక పంటలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబాలను ఇళ్ల వద్ద విడిచిపెట్టి మైదాన ప్రాంతాలకు వలస వెళుతున్న గిరిజనం, వలసలను నిలువరించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న సిబ్బంది సకాలంలో పనులు కల్పించలేకపోవడం అరకొర పనులతోనే సరిపెట్టడం పనులు చేసిన వెంటనే డబ్బులు జమ చేయకపోవడం తదితర కారణాలతో వలసలు పోతున్న గిరిజనులు ఇటీవల కాలంలో బాలరేవులు గ్రామం నుంచి తుని పరిసర ప్రాంతాలకు పని నిమిత్తం వెళ్లిన పిట్టల కామేష్ అనే గిరిజనుడు రోడ్డు ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకి చేరుకోవడం కుటుంబానికి తీరని విషాదం మిగిల్చిన దాఖలాలు అనేక సందర్భాల్లో పనులు నిమిత్తం వెళ్లినవారు మరణించడం తమ కుటుంబాలకు తీరని నష్టం గా భావించవచ్చు. వలసల నిమిత్తం హైదరాబాదు, విజయవాడ, రాజమండ్రి, తుని, అనకాపల్లి నగరాలకు వెళ్లిన గిరిజనులు కొంతమంది దళారుల చేతిలో మోసపోవడం కష్టానికి ప్రతిఫలం దక్కకపోవడం వట్టి స్నేహితులతో అతి కష్టం మీద గ్రామాలకు చేరుకోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిస్థాయి పని దినాలు కల్పించి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరల అనుగుణంగా రోజు కూలీని 400 రూపాయలు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రోజు కూలి 200 రూపాయలు ఇస్తున్న నేడు కేజీ వంటనూనె 180 కొనుగోలు చేసి ఏ విధంగా కుటుంబ పోషణ చేయగలమని బ్రతుకు భారంతో వలసలు తప్పడం లేదని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.



# జాతీయ ఓటర్ల దినోత్సవం

**తగరపువలస, జనవరి 25, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం మరియు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్థానికులు, చాత్రోపాధ్యాయులు సహకారంతో వార్డ్ లో ఉన్నవారికి అవగాహన కల్పించారు.భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారని ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజాస్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేశారు.18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రంలలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించిందని అవగాహన కలిగించారు.అర్హత కలిగిన ఓటర్లు సమయానికి నమోదు చేసి ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలని, ఈ చొరవ యువతకి సాధికారత, వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తినిస్తుందని సచివాలయ వార్డు వెల్ఫేర్ సెక్రటరీ ముద్దాడ సూర్యచంద్రరావు చెప్పారు. వార్డ్ ఎమ్యూనిటీస్ సెక్రటరీ భార్గవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వార్డులో ఉన్న ప్రజలందరికీ చైతన్యం కలిగించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ ద్వారా పరిసరాలపై పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల ఛాత్రోపాధ్యాయులు రాహేలు, కృష్ణవేణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అవంతిలో జాతీయ ఓటర్ల దినోత్సవ
# అవగాహనా కార్యక్రమం



**తగరపువలస, జనవరి 25, మేజర్ న్యూస్ :**

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, తగరపువలస అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఓటరు అవగాహనను పెంపొందించడానికి మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమంతో ప్రారంభించారు, ఇక్కడ విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవడానికి మరియు ఇతరులను కూడా అదే విధంగా ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామని. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి న్యాయమైన మరియు నైతికమైన ఓటింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను ప్రతిజ్ఞతో నొక్కి చెప్పారు. జాతీయ ఓటరు అవగాహన కార్యక్రమములో భాగంగా క్విజ్ పోటీలు మరియు కళాపోటీలను నిర్వహించినారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ప్రజాస్వామ్య సెటప్‌లో పౌరుల హక్కులు మరియు బాధ్యతల గురించి వారి జ్ఞానం మరియు సృజనాత్మకతను ప్రదర్శించారు. చిప్పాడ గ్రామంలో ఓటింగ్ విశిష్టతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం విశేషం. విద్యార్థులు, అధ్యాపకులు చురుగ్గా పాల్గొని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బ్యానర్లు పట్టుకుని, నినాదాలు చేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత పాత్ర ముఖ్యమనే సందేశంతో కార్యక్రమం ముగిసింది. కళాశాల విద్యార్థులలో సామాజిక బాధ్యత మరియు పౌర నిశ్చితార్థం యొక్క భావాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉందని . ఈ కార్యక్రమము ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళి కృష్ణ, డైరెక్టర్ డాక్టర్. ఏ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొంప మునుగుతోందని
# విజయసాయి రెడ్డి రాజీనామా డ్రామా.
**- బుద్ధ నాగ జగదీష్.**

**అనకాపల్లి, జనవరి 25, మేజర్ న్యూస్:**



వైసీపీలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి ఐదు సంవత్సరాలు కాలంలో ఉత్తరాంధ్రను అబద్దాలతో ప్రజలు ఆస్తులను, ప్రభుత్వ భూములు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా పాలన వ్యవహారాల్లో కనుసైగతో శాసించి విశాఖలో మూడున్నర సంవత్సరాలు వైకాపా అంటే విజయసాయిరెడ్డి అన్నట్టుగా ఆయన హవా సాగిందని, ఇప్పుడు రాజీనామా డ్రామా తో చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి, కేసులు నుండి బయటపడడానికి హై డ్రామా నడుపుతున్నారని మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విజయసాయి రెడ్డి పై శనివారం ఒక ప్రకటనలో విరుచుకుపడ్డారు. బిల్డ్ ఏపీ పేరుతో 6116 ఎకరాలు సన్నకారు చిన్న రైతులు, దళితులు, బలహీనవర్గాల భూములను అధికార మదంతో రైతులను బెదిరించి భీమిలి, కాపులఉప్పాడ, మధురవాడ, ఎండాడ, కొమ్మాది, పద్మనాభం, ఆనందపురం ప్రాంతాల్లో కీలకమైన భూములు అన్నింటిని రైతులను బెదిరించి కారు చౌకగా కొనుగోలు చేసి సబ్ రిజిస్టర్ ఆఫీసులో రేట్లు ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేసి సుమారు 800 కోట్లు రూపాయలు దోచుకున్నారని నాగ జగదీష్ అన్నారు. భీమిలి భోగాపురం మధ్య ప్రతిపాదిత ఆరు వరుసల రహదారి అలైన్మెంట్ కు ఆనుకుని భీమిలి మండలం నేరెళ్లవలస, బీచ్ రోడ్డు, విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయానికి సమీపంలో అనేకమైన భూములు కొనుగోలు చేశారని, కూతురు - అల్లుడికి చెందిన ఎల్.ఎల్.పి కంపెనీ పేరుమీద భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, అక్కడ రైతులకు విక్రయించడానికి అమ్మడానికి ఆసక్తి లేకపోయినా అధికారంతో మధ్యవర్తులు ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి భీమిలి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కేంద్రంగా చేసుకుని అనేక లావాదేవీలు చేసుకున్నారని, ఎన్నికలకు ముందు ఆనందపురం మండలం తుర్లవాడ వద్ద కొండపై భూములను పరిశీలించేందుకు విజయ్ సాయి రెడ్డి వెళ్లడం నాడు కలకలం సృష్టించిందని అన్నారు. తమ కుమార్తె నిర్మించే విద్యాసంస్థల కోసం వాటిని పరిశీలించినట్లు చర్చ సాగిందని, ఎంతో విలువైన ఆ ప్రాంత భూములను విజయ సాయి రెడ్డి గుప్పెట్లోకి వెళ్లిపోతాయని ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారని నాగ జగదీష్ అన్నారు. విశాఖ సి పోర్టు వ్యవహారంలో విజయసాయిరెడ్డి అల్లుడు మెడకు, ఉచ్చు బిగించిందని తెలుసుకున్న నేపథ్యంలో ఈడి రంగప్రవేశంతో కె.వి.రావుకు తిరిగి కాకినాడ సి పోర్ట్ ను అప్పగించిన తరువాతే విజయ సాయి రెడ్డి రాజీనామా డ్రామాలాడుతున్నారని, వైసీపీలో చేయకూడని పాపాలన్నీ చేసి, ఇప్పుడు రాజకీయ వైరాగ్యాన్ని ప్రదర్శించి వ్యవసాయం చేసుకుంటానని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని నాగ జగదీష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక
# సంఘ అభివృద్ధికి తోడ్పడాలి.
**మున్సిపల్ కమిషనర్ రామారావు.**

**పలాస,జనవరి 25,మేజర్ న్యూస్**



పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల ప్రతీ ఒక్కరూ అస్తి పన్ను,ఆక్రమణల పన్ను,ఖాళీ స్థలాల పన్ను, వాణిజ్య ప్రకటనల పన్ను,మున్సిపల్ షాపులలో ఉన్న వ్యాపారులు బకాయి ఉన్న పన్నులను సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ పన్నులు బకాయిలు ఉన్న వారు ఈ నెల 31 వ తేదీ లోగా చెల్లించాలని కోరారు.బకాయిలు ఉన్న పన్నులు చెల్లించని యెడల ఫిబ్రవరి 1వ తేది నుంచి అపరాధ రుసుము విధించబడుతుందని తెలిపారు.సకాలంలో మున్సిపల్ పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అదే విధంగా మున్సిపాలిటీలో ఉన్న ప్రజలంతా హౌస్ హెల్డ్ మ్యాపింగ్ లో రిజస్టర్ చేయించుకోవాలని దీని కోసం సచివాలయాలలో సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలన్నారు.ఇప్పటికే 90 శాతం మంది మ్యాపింగ్ చేయించుకున్నారని మిగిలిన వారు కూడా మ్యాపింగ్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

## ఓటుతోనే సమాజానికి,
# మార్పు ఆర్ఎంపీ వైద్యులు



**ఆనందపురం జనవరి 25 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలం వెల్లంకి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో, ఆర్ఎంపీ జోనల్ సమావేశం జరిగింది. వాటర్స్ దిన%శీ% రోజు సందర్భంగా సమావేశంకి విచ్చేసిన విఆర్ఓ నిడిగట్టు రామకృష్ణ, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల ఇంచార్జ్, విచ్చేసి సభ్యులలో ఓటు హక్కు ను తెలియజేస్తూ, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చే బలమైన ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకుంటే అద్భుతమైన ప్రజాస్వామ్యాన్ని పొందగలమని, సమాజానికి మంచి జరిగేలా చూడొచ్చని, డబ్బుకి ఓటు వెయ్యరాదని, ఓటు మన జన్మ హక్కుగా భావించాలని జోషి కోరారు. స్థానిక విఆర్ఓ నిడిగట్టు రామకృష్ణ ఆర్ఎంపి వైద్యులతో ఓటు విలువలు తెలియచేస్తూ, ప్రతి ఒక్కరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు కార్యదర్శి కెఎన్ రావు కనకారావు రామకోటి, పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి. బాలశంకరం రఘు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు
## డాక్టరుపై చర్యలకు ఆదేశాలు

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్:**



ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ హెచ్చరించారు. స్థానిక ఎన్.టి.ఆర్. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ శనివారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రసూతి వార్డులో చికిత్స నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారనే పిర్యాదుతో జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేసి, విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో రోగులు, ప్రసూతి వార్డులో బాలింతలతో జిల్లా కలెక్టరు నేరుగా మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బందిని విచారించారు. విచారణ అనంతరం గైనిక్ వార్డులో విధులు నిర్వహిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న డా. సిహెచ్. శోభాదేవి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంటు మరియు ఇంచార్జి డిసిహెచ్ఎస్ ఎస్. శ్రీనివాసరావును జిల్లా కలెక్టరు ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఇండియన్ ఐకాన్ అవార్డు కు
# ఎంపికైన ట్రస్ట్ చైర్మన్ సోమేష్

**ఆరిలోవ, జనవరి 25, మేజర్ న్యూస్**



జీవీఎంసీ 9వ వార్డు, విశాలాక్షి నగర్, విశాఖపట్నం కి చెందిన శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ చైర్మన్ సోమేష్ గురు స్వామి కు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారాలకు ఎంపికైనట్టు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఫిబ్రవరి 2 న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఈ పురస్కారాన్ని అందజేయునట్లు పేర్కొన్నారు...కార్తీక మాసం లో అయ్యప్ప భక్తులకు ప్రతీ రోజు అన్నదానం చేసి విశిష్ట సేవలందించిన శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ చైర్మన్ సోమేష్ గురు స్వామి కు జాతీయ స్థాయిలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు కి ఎంపికయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కోట జోగినాయుడు వర్ధంతి వేడుకలు

### జోగినాయుడు చిత్రపటంకు పూలమాలలువేసి నివాళుల ర్పించిన మాజీ ఎంపీపీ గౌరి, ఎంపిటిసి సుమన్....

**అధిక సంఖ్యలో పాల్గొన్న బంధువులు, అభిమానులు**

**గరుగుబిల్లి ,జనవరి 25,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రావివలస గ్రామంలో ఉమ్మడి విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ,గరుగుబిల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, కోట జోగినాయుడు(రవి) వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కోట జోగి నాయుడు చిత్రపటంకు మాజీ ఎంపీపీ కోట గౌరి, అరకు పార్ల మెం టు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు ,ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్ ),తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆర్నిపల్లి గంగాధరనాయుడు, తోటపల్లి ఎడమ కాలువ పరిధిలోని రావివలస నీటి సంఘం అధ్యక్షులు గంట సీతం నాయుడు, వెంకటనాయుడు, టి సి మెంబర్ సత్యనారాయణ ,శ్రీనివాస రావు, భానుమూర్తి, అరకు పార్ల మెంట్ జిల్లా కమిటీ మెంబర్ విజయవాంకుశం తదితరులు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. కోట జోగి నాయుడు వర్ధంతి వేడుకలు సందర్భంగా గ్రామంలోని సత్య సాయిబాబా మందిరంలో అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహిం చారు.

## విద్యార్థులలో దాగివున్న
# నిగూఢమైన ప్రతిభను వెలికి తీయాలి.
**పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.దాశరథి.**



**పలాస, జనవరి 25, మేజర్ న్యూస్**

విద్యార్థులలో దాగివున్న నిగూఢమైన ప్రతిభను వెలికి తీయాలని పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.దాశరథి కోరారు.పుదుచ్చేరి లో ఈ నెల 20 నుండి 25 వరకు జరిగిన సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2025 లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జినగ షణ్ముఖరావు మార్గదర్శకత్వంలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి జస్వంత్ పాత్రో తయారు చేసిన రిజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం అనే ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి విభాగంలో మూడవ స్థానాన్ని సాధించింది.వీరికీ పుదుచేరి స్పీకర్ మరియు విద్యాశాఖ మంత్రులు చేతుల మీదుగా ట్రోఫీ, సర్టిఫికెట్ మరియు వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేసారు.గెలుపొందిన విద్యార్థి మరియు గైడ్ టీచర్ కు పాఠశాల హెచ్ఎం డి.దాశరథి,పాఠశాల యాజమాన్య కమిటీ తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జలుమూరు కేజీబీవీలో సామాజిక తనిఖీలు..




**జలుమూరు జనవరి 25 మేజర్ న్యూస్:**

జలుమూరు కేజీబీవీ పాఠశాలలో బుధ,గురువారాలలో సామాజిక తనిఖీలు జరిగాయి. సామాజిక తనిఖీలు పట్ల సంతృప్తి ఇచ్చాయని అధికారులు తెలిపారు. విద్యార్థినీల సామర్థ్యాలతో పాటు, మౌలిక వసతులు, స్టాకు రిజిస్టరు, ఇతరత్రా దస్త్రాలను పరిశీలించి అధికారులు సంతృప్తి చెందారు. విద్యార్థినీల దినచర్య, మెనూ ప్రాప్తికి భోజనం పెడుతున్నది లేనిది, వాటి నాణ్యతను, పరిసరాల పరిశుభ్రత, కిచెన్ గార్డెను వంటివి పరిశీలించారు. తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ యశోద, విద్యా కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో చీడిగుమ్మల గ్రామం లో శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరులు సారి ఊరేగింపు కార్యక్రమం

**గొలుగొండ మండలం జనవరి 25 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలంలో చీడి గుమ్మల గ్రామంలో శ్రీశ్రీ గౌరి పరమేశ్వరుల సారి ఊరేగింపు కార్యక్రమము లోఅంగరంగ వైభవముగా పురవీధులలో గ్రామంలో ప్రజలు అందరూ ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ ఊరేగింపుకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాపరపు చినబాబు ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ చీడి గుమ్మల గ్రామ పెద్దలు ఈకార్యక్రమం లో పాల్గొన్నారు.

# హైస్కూల్లో భవనానికి విజికే మూర్తి నామకరణం చేస్తా

## - విజికి మూర్తి సంస్కరణ సభలో ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆడిటోరియంలో కామ్రేడ్ వీజీకే మూర్తి సంస్మరణ సభలో స్థానిక శాసనసభ్యులు గొండు. శంకరరావు మాట్లాడుతూ ఎన్టీర్ మున్సిపల్ హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన భవనానికి విజికేమూర్తి పేరు పెడతామని ప్రకటించారు. పూర్వ శాసన మండలి సభ్యులు యం.వి.ఎస్. శర్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు, స్థానిక మాజీ శాసనసభ్యులు గుండ. లక్ష్మీదేవి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. తులసీదాస్ మాట్లాడుతూ యావజ్జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన మహా నాయకుడని కొనియాడారు. గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ యూనివర్సిటీ ఏర్పాటుకు పాదయాత్ర నిర్వహించారని అన్నారు. విజికే మూర్తి గారు జీవిత విశేషాలు ఉద్యమాలకు సంబంధించి ప్రజాశక్తి ప్రత్యేకసంచికను ఆవిష్కరించారు. ప్రారంభానికి ముందు వీజికే మూర్తి గారి చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కృష్ణమూర్తి, సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. సతీష్, ప్రముఖ కథారచయిత అట్టాడ. అప్పల



నాయుడు, డా. సుధీర్, ఎ.పి ఎన్.జి.ఓ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి చౌదరి. పురుషోత్తంనాయుడు, సిపిఐ యం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి. ప్రకాష్, ఎన్.టి.ఆర్. యం.హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు సంఘం జామి. భీమశంకర్, సీఐటీయూ సీనియర్ నాయకులు కేతవరపు. శ్రీనివాస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె. నాగమణి, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు, విజికే మూర్తి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలిపి అందించారు.. అభయ హస్తం..

## - సూర్య కదనానికి స్పందన.. - కాళింగ సంక్షేమ సంఘం, ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్ :** పోలాకి మండలం కొల్లివలస గ్రామ అగ్ని ప్రమాద బాధితులకు ఆసరాగా నిలిచి ఆదుకున్న నరసన్నపేట కాలింగ సంక్షేమ సంఘం, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్. చేయి చేయి కలిపి ఆర్థిక సహాయం అందజేశారు సర్వస్వం కోల్పోయిన నిరుపేదలకు బాసటగా నిలిచి తామున్నామనే భరోసా కల్పించారు. వీరందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు. ఈనెల 21వ తేదీన జరిగిన అగ్ని ప్రమాద కథనాన్ని సూర్య దినపత్రిక ప్రచురించింది. స్పందించిన ప్రముఖ స్వచ్ఛంద సేవా కార్యకర్త, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ తమకు తెలిసిన సోషల్ మీడియా సమూహాల్లో వీరి సహాయార్థం అభ్యర్థించారు. ప్రతిస్పందించిన నరసన్నపేట కాలింగ సంక్షేమ సంఘ గ్రూప్ సభ్యులు చేయి చేయి కలిపి 55 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు తమవంతుగా ఆసరాగా నిలిచి, బాధితుల ఇంటి నిర్మాణ పనులకు రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు, కాలింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ చేతుల మీదుగా శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో



సర్వస్వం కోల్పోయిన బాధితులు మానవత్వ దృకృథంతో తమకు బాసటగా నిలిచిన ఈ ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమను ఆదుకునేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జి జె సి ప్రిన్సిపాల్‌గా హనుమంతరావు బాధ్యతల స్వీకరణ



**పూసపాటిరేగ, జనవరి 25, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా మొయిద హనుమంతరావు శనివారం బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలు కళాశాలల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందాలు కూడా కలిసి పుష్పగుచ్చాలను బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ హనుమంతరావుకు అందజేశారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా హనుమంతరావు కళాశాల అభివృద్ధికి అంతేకాకుండా కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు అంకిత భావంతో పనిచేస్తారన్న ఆశాభావాన్ని పలువురు ప్రిన్సిపాల్సు, అధ్యాపక బృందాలు వ్యక్తం చేశారు. అందరి సహకారంతో కళాశాలను అన్ని విధాలుగా ఆదర్శ కళాశాల గా తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలు సాధనకు తన శక్తి వంచన లేకుండా పని చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ హనుమంతరావు తెలిపారు. బాధితులు స్వీకరించిన ప్రిన్సిపాల్ హనుమంతరావును కలిసిన వారిలో కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, పదవి విరమణ పొందిన డి ఈ వివో బోని అప్పారావు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి ప్రథమ చికిత్స శిక్షణ అవసరం

## డాక్టర్. తెన్నేటి వెంకట బాల మురళీకృష్ణ

**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు పాటు నిర్వహించబడింది. జిల్లా నలుమూలల నుండి 26 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ గార్లుచే ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా హై బీపీ, లో బిపి, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, విపత్తుల సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, "గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని




అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలని, ఆపద సమయంలో తోటి వారిని రక్షించాలని, సరైన సమయంలో అంబులెన్స్ కి కాల్ చేయాలని మరియు దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కి పంపించాలని శ్రీకాకుళం జిల్లా డి ఎం హెచ్ ఓ, డాక్టర్. తెన్నేటి వెంకట బాల మురళీకృష్ణ గారు శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు వివరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా చేసే సేవలను గురించి చెప్తూ ఆపద సమయంలో ప్రథమ చికిత్స చేసి రక్షించిన వారికి సరైన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ పార్టిసిపేట్షన్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుంది . కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బలివాడ మల్లేశ్వరరావు గారు, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం కళ్యాణ్ చక్రవర్తి, చిన్మయ్ రావు, పి. చైతన్య కుమార్, ఇతర రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్ ఒక్కరోజు అవగాహనా సదస్సు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా



**శ్రీకాకుళం టౌన్, జనవరి 25, మేజర్ న్యూస్:** పారా లీగల్ వాలంటీర్స్ కు ట్రైనింగ్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేశారు. ఈ ట్రైనింగ్ లో భాగంగా వీరికి న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను గూర్చి పారా లీగల్ వాలంటీర్స్ యొక్క విధులు తెలిపారు. పారా-లీగల్ వాలంటీర్ ప్రజలకు, ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన వారికి, మానవ గౌరవంతో జీవించే హక్కు గురించి తెలుసుకునేలా, రాజ్యాంగ బద్ధం, చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన అన్ని హక్కులతో పాటు విధులు, బాధ్యతలను నిర్వర్తించేలా వారికి అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్. సన్యాసినాయుడు, న్యాయవాది ఎ భువనేశ్వర్, న్యాయవాది జి ఇందిరా ప్రసాద్, జిల్లాలో గల పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో ఐఐఐటీలో

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్ న్యూస్** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ గారు మాట్లాడుతూ 2011 సం.లో మన్మోహన్ సింగ్ గారు ఈ ఓటర్ల




దినోత్సవం ప్రారంభించారని, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులంతా ఓటరు గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎచ్చెర్ల తహశీల్దారు శ్రీ. గోపాలరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగి ఉండేలా ఎన్నికల కమిషన్ ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని ప్రజలు, వయోజనలు వినియోగించుకోవల న్నారు. ఏవో ముని రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ప్రతి పౌరుడుకి ఓటు హక్కు కల్పించింది అని అన్నారు. డీన్ మోహన్ కృష్ణ చౌదరి మాట్లాడుతూ ఓటర్ల నమోదు చేసుకోవడం తో పాటు ఓటు ను సక్రమంగా వినియోగించుకోవటం కూడా ముఖ్యమని తెలియజేసారు. ఈ సందర్భంగా ఈ రోజు సుమారు 400 మంది విద్యార్థులు డాక్టర్ ఎం.పి సూరి గణేష్ గారి ఆధ్వర్యంలో ఆన్లైన్లో తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల తహసీల్దార్ ఆఫీస్ ఆర్.ఐ జి. శ్రీనివాసరావు, ఫైనాన్స్ ఆఫీసర్ వి. వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వి. సింహాచలం, డా. బి. శ్రీధర్, శ్రీ. తంగి అసిరినాయుడు, డా. శ్రీనివాస రావు మరియు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## దేశం నేత మాజీ సర్పంచ్ పై

# అట్రాసిటీ కేసు

**కొత్తూరు జనవరి 25(మేజర్ న్యూస్):** కొత్తూరు మండల దేశం నేత, మదనాపురం పంచాయితీ మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు జంక కృష్ణమూర్తి ల పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు మదనాపురం గ్రామానికి చెందిన .లిమ్మక దేవిక అనే మహిళ, భూమి తగాదవిషయం లో మాధవరావు, కృష్ణమూర్తి అనే వ్యక్తులు ఇంటికి పిలిచి కులం పేరుతో దూషించారని, ఈ విషయం పై గ్రామ పెద్దలకు చెప్పిన తనకు న్యాయం జరగలేదని పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో లిమ్మల దేవిక పేర్కొంది. తనకు జరిగిన అన్యాయం పై పోలీస్ స్టేషకు వచ్చానని, తమరు న్యాయం చేయాలని ఆమె పిర్యాదు లో పేర్కొంది.

## గణతంత్ర దినోత్సవానికి

# ఏర్పాట్లు పూర్తి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**శ్రీకాకుళం, జనవరి, 25, మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వెల్లడించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు



జారీ చేశారు. వేదిక, వేదికకు కుడి, ఎడమ వైపుల సిటింగ్ ఏర్పా ట్లు , వివిధ శాఖలు ఏర్పాటు చేస్తున్న శకటాలు, స్టాల్స్, తదితరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఎపిఎంఐపి ఉప సంచాలకులు శ్రీనివాసరావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, సెట్విస్ సిఈఓ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విజయానికి

# ఓటే మూలాధారం

**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం




సందర్భంగా కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రజాస్వామ్య విజయంలో ఓటే కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, నినాదాలు చేస్తూ ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాదరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకొని, ప్రలోభాలకు లొంగకుండా, విజ్ఞత, సేవా తత్పరత కలిగిన నాయకుడిని ఎన్నుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలు అనుగుణంగా ప్రజాస్వామ్య విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్యార్థులు నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాశాల అకాడమిక్ డైరెక్టర్ జి . వి జగన్నాథ రావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, పి .ఒ . పాగోటి .మోహనరావు, డి . కోటేశ్వరరావు ఎన్ . ఆనందరావు ,బి . రవీంద్ర, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు

**శ్రీకాకుళం, జనవరి 25 , మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు లభించింది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పనలో, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పని తీరు కనబరిచినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఈ



అవార్డును ప్రదానం చేశారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లాకు చెందిన మరో నలుగురు ఎన్నికల అధికారులు కూడా ఈ అవార్డును అందుకున్నారు. 2024 ఎన్నికల నమోదు ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్, ఆయన బృందం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు జిల్లా అధికారుల కృషికి ఒక గుర్తింపుగా నిలుస్తుంది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జిల్లా నుంచి అవార్డు అందుకున్న వారిలో శ్రీకాకుళం మండలం తహసీల్దారు సిహెచ్. గణపతి, పలాస అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్ఓ ఐ. నీలవేణి, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్ఓ వంజరాపు జగన్నాథరావు, కలెక్టరేట్ సి సెక్షన్ టెక్నికల్ సపోర్టర్: ఎం. సత్యనారాయణ కూడా ఉన్నారు.

# శ్రీ జ్ఞానజ్యోతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్:** నరసన్నపేటలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల, స్వాతంత్ర ఉద్యమ నాయకుల వేషధారణతో మారుతి నగర్ వీధులలో ప్రదర్శన నిర్వహించారు. జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు విశిష్టతను, తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసన్నపేట ఎక్సైజ్ ఎస్సై గురుమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు అందించిన విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించే ఓటు హక్కు అందరూ నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్. రాంబాబు, వార్డు సభ్యులు గొలివి రామారావు పాల్గొన్నారు. శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ బోర రామారావు, వెలమల భాస్కర రావు, తత్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చందులూరులో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, జంతు సంక్షేమ పక్షోత్సవాలు

**లక్కవరపుకోట, జనవరి 25, మేజర్ న్యూస్:** మండలములోని చందులూరు గ్రామంలో శని వారం ఉచిత పశువైద్య శిబిరం డాక్టర్ కె గాయత్రి ఆధ్వర్యము లో నిర్వహించారు ఈ శిబిరంలో భాగంగా 12 కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్లు, 24 చూలు తనిఖీలు, 29 గర్భకోశ వ్యాధులు కు చికిత్సలు, 41 సాధారణ చికిత్సలు, 36 పెయ్యలు



మరియు 106 పడ్డలు అలాగే పశువులకు, 500 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు జంతు సంక్షేమ పక్షోత్సవాలలో ( జనవరి14 నుండి జనవరి 30 వరకు) భాగంగా రైతులకు జంతు సంక్షేమం కోసం అవగాహన కల్పించారు.

## ఐడిబిఐ బ్యాంక్ సహకారంతో

# బుచ్చిపేట పాఠశాలకు ఫర్నిచర్ ..

**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్ :** బుచ్చిపేట ప్రాథమిక పాఠశాలకు శ్రీకాకుళం ఐడిబిఐ బ్యాంకు వారు సిఎస్ఆర్ ఇన్నిటిటివ్ ప్రోగ్రామ్ లో భాగంగా పాఠశాలకు 15 బెంచీలు , పురిఫికేషన్ వాటర్ మెషిన్ , ఐరన్ లాకర్ ను అందజేశారు. శనివారం మండల విద్యాశాఖ అధికారులు యు. శాంతారావు పి. దాలినాయుడు బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో వీటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె. శారద, సహోపాధ్యా యులు బి. సునీత, ఎం. రాంబాబు పాల్గొన్నారు.



# యాక్సిస్ నిఫ్టీ500 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 25, మేజర్ న్యూస్:**
నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్ఐని ట్రాక్ చేసే యాక్సిస్ నిఫ్టీ500 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్ పేరిట ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్‌ను యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ సంస్థ, ఆవిష్కరించిందని ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు.నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుందని మరింత సరళతరంగా, తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుందని,ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 ముమెంటం 50టీఆర్ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యమని . అయితే, స్కీము యొక్క పెట్టుబడి లక్ష్యం నెరవేరుతుందనే నిర్దిష్ట హామీ ఉండదన్నారు. ముమెంటం ఇన్వెస్టింగ్ అనేది, ప్రస్తుత ధరల ధోరణులు ఇకపైనా కొనసాగే అవకాశాలుఉంటే, తద్వారాఒనగూరే ప్రయోజనాలను అందిపుచ్చుకునే విధంగా ఉంటుందని . అంతర్జాతీయ మార్కెట్లలో ఇదొక శక్తివంతమైన వ్యూహంగా చారిత్రకంగా రుజువైందని . భారత్ కూడా ఇందుకు మినహాయింపు కాదని పటిష్టమైన వృద్ధి గతిని కనపరుస్తున్న స్టాక్స్ పనితీరును మదింపు చేసే విధంగా నిఫ్టీ500 ముమెంటం 50 ఇండెక్స్ రూపొందించబడిందన్నారు ఒడిదుడుకులకు తగ్గట్లుగా సర్దుకుంటూ,గత 6 నెలలు మరియు 12 నెలలుగా మెరుగైన రాబడులు అందిస్తున్న స్టాక్స్ తీరుతెన్నులను ఇది పరిగణనలోకి తీసుకుంటుందని అత్యుత్తమంగా రాణిస్తున్న స్టాక్స్‌పై ప్రధానంగా దృష్టి పెడుతూ, ఇటీవలి కాలంలో మెరుగైన పనితీరు కనపర్చిన స్టాక్స్, భవిష్యత్తులోనూ మరింతగా రాబడులను అందించే అవకాశాలుఉండవచ్చనే అంచనాలతో ఇన్వెస్ట్ చేయడం ద్వారామదుపరులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ ఫండ్ ప్రయత్నిస్తుందన్నారు.

# దావోస్ నుంచి చంద్రబాబు తెచ్చింది శూన్యం

## - సుమారు 90 కోట్ల రూపాయలు బూడిద

**ఆమదాలవలస, జనవరి 25, మేజర్ న్యూస్**



దావోస్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన వలన శూన్యం తప్ప చేసింది ఏమీ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సుమారు నెల రోజుల ముందు నుంచే చంద్రబాబు, తన ఎల్లో మీడియా చేసిన హడావుడి సాదాసీదాగా లేదని, తీరా చూస్తే దావోస్ నుండి రిక్త హస్తాలతో చంద్రబాబు వెనుదిరిగారని అన్నారు. ఇది తన ఘోర వైఫల్యానికి నిదర్శనం అని, దీనికైన సుమారు 90 కోట్లు ఖర్చు బూడిద పాలైందని విమర్శించారు.తన ఎల్లో మీడియాతో విజనరీ అని బాకాలు ఊదించుకున్న చంద్రబాబు నాయుడు దావోస్ నుండి ఎటువంటి పెట్టుబడులు తీసుకురాలేకపోవడం నిజంగా శోచనీయం అన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణ సుమారు 1.35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించగలిగిందని తెలిపారు. మన రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కక్ష సాధింపులపై పెట్టిన శ్రద్ధ పాలన పై లేదని అన్నారు. గతసారి మొదటిసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి తన మొదటి ప్రయత్నంలోనే 1.70 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించారని, అప్పట్లో పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తూ స్వదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కోట్లు ఖర్చుపెట్టి దావోస్ వరకు వెళ్ళాలా అంటూ ఎద్దేవా చేశారని అన్నారు. మరి ఏ ఒప్పందాలు లేకుండా సుమారు 90 కోట్లు ఖర్చు పెట్టి రిక్త హస్తాలతో తిరిగొచ్చిన చంద్రబాబుపై ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏమీ మాట్లాడటం లేదని అన్నారు. చంద్రబాబు తన కుమారుడు లోకేష్ ని ఎప్పుడూ జాకీలు పెట్టి లేపే తమ ఎల్లో మీడియా ఏం రాయాలో తెలియని దిక్కుతోచక అయోమయంలో ఉందని ఎద్దేవా చేశారు.

# సహజ పద్ధతిలో భారతదేశ నమూనా

## -రూపొందించిన వెదుర్లవలస పాఠశాల విద్యార్థులు



**ఆమదాలవలస రూరల్, జనవరి 25, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం వెదుర్ల వలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు వినూత్న రీతిలో భారతదేశ నమూనాను శనివారం రూపొందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశ చిత్రపటాన్ని మూడు రంగులతో సహజ పద్ధతి తో కూడిన విధానంతో తయారు చేశారు. నూలు సంచులతో, సేంద్రీయ ఎరువులను ఉపయోగించి వీటిని రూపొందించారు. పాలిథిన్ సంచులను బదులు కాటన్ సంచులనే వాడాలని, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలను పండించాలని అవగాహన కల్పించే విధంగా వీటిని తయారు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**శృంగవరపుకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
జాతీయ ఓటర్ల దినోత్సవం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో పట్టణములోని ర్యాలీ నిర్వహించారు. అనంతరం




తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన సభలో తాసిల్దార్ అరుణకుమారి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం వేపాడ బ్రిడ్జి స్కూల్ విద్యార్థినులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. అనంతరం సీనియర్ సిటిజెన్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓటరు అక్షరాస్యత వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవ రావు, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీలు, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

**బాడంగి, జనవరి 25, మేజర్ న్యూస్:**
స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోఆకర్షణీయమైన ముగ్గులు కార్యాలయం లోపల అందమైన పెయింటింగ్ లు తో అందరినీ ఆకర్షించే లా ఎంపీడీవో కార్యాలయం సుందరంగా ఆదివారం జరిగే గణతంత్ర వేడుకలకు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులతో వివిధ రకాల ముగ్గులు, పెయింటింగులు పోటీలను నిర్వహించారు పోటీలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర వేడుకలు రోజున బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు ప్రతీ కార్యక్రమం కూడా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఎంపీడీవో




స్వయంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు ఆయన ముందుగా ఆదర్శంగా నిలబడి చేస్తున్నటువంటి మంచి పనులకు మండలంలోని అన్ని డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.



# వరి నూర్పిడిలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## -రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**ఆమదాలవలస రూరల్, జనవరి 25, మేజర్ న్యూస్**
పొలాల్లో రైతులు యంత్రాలతో వరికుప్పలు నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ శ్రీకాకుళం డివిజన్ ఈఈ పైడి యోగేశ్వరరావు శనివారం తెలిపారు. పొలాల్లో ధాన్యాన్ని నూర్పిడి యంత్రాల ద్వారా చేసే సమయంలో ఎండు గడ్డి గాలివలన విద్యుత్ 11 కేవీ, 33కేవీ వైర్లపై పడి ఉంటున్నాయి. దీనివలన రాత్రి వేళల్లో మంచు తాకిడి విద్యుత్‌వైర్లపై ఉన్న ఎండిగడ్డి వలన షార్ట్‌సర్క్యూట్ జరిగి బ్రేక్ డౌన్ కారణంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. రైతులు, నూర్పిడి యంత్ర వాహనదారులు వరి పంటను నూర్పిడి చేసే సమయంలో విద్యుత్ వైర్లు వైపు కాకుండా వేరొక మార్గం వైపు నూర్పిడి చేస్తే తీగలపై గడ్డి నిల్వ ఉండదు. రైతులు ఈ సమస్యను గుర్తించి నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ సిబ్బందితో నూర్పిడి చేసే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు సహకరించి ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించి వరి నూర్పిడిని చేసుకోవాలని సూచించారు.


# ప్రతిడిపోకు ఐదు కొత్త బస్సులు

## ఆర్టీసీ బలోపతం చేయడానికి అన్ని చర్యలు

## ఉద్యోగ సమస్యలు పరిష్కార దిశగా చర్యలు

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియూరి దున్న దోర

**రామభద్రపురం, జనవరి 25, మేజర్ న్యూస్:**



ఆర్టీసీని బలోపేతం చేయడానికి పక్క ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆర్టీసీ జోనల్ చైర్మన్ అరుకునియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సియూరి దున్నదోర తెలిపారు మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి డిపోకు ఐదు కొత్త బస్సులు కేటాయించిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఆర్టీసీ లాభాల బాటలో ప్రయాణించే దిశగా ఆర్టీసీ ఉన్న అధికారులు ఉద్యోగులతో చర్యలు జరుపుఉన్నామని తెలిపారు ఇందులో భాగంగా జోనల్ పరిధిలో అన్ని డిపోలు లో సమీక్షలు జరిపి వారి యొక్క సమస్యలను కూడా గుర్తిస్తామని అన్నారు సంక్రాంతి పండుగలు జోనల్ పరిధిలో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు ప్రయాణికుల ద్వారా ఆదాయం వచ్చిందని గతంలో కంటే ఇది రెట్టింపు సంఖ్యలోవచ్చిందని అన్నారు జోనల్ పరిధిలో 165 స్కాబ్ బస్సులు గుర్తించామని తెలిపారు ఉత్తరాంధ్రలో అతిపెద్ద జాతరైన సంబరపోలమాంబ పండకు ఎక్కువ బస్సులు నడుపుతున్నామని దీనిపై ఆర్టీసీ ఉన్నత అధికారులు దృష్టి సారించారని తెలిపారు అలాగే రామభద్రపురం మండలం ఏనుబరువు గిరిజన గ్రామానికి సాలూరు డిపో నుంచి గురువు నాయుడుపేట మీదగా బస్సు సౌకర్యం పునర్దించన్నమని తెలిపారు దీనిపై ఆర్టిసి ఉన్నతాధికారులతో మాట్లాడునుమన్నారు సూపర్ సిక్స్ కచ్చితంగా అమలు చేస్తాం గత ఎన్నికలు లో ముందు కూటమిప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని దీనిపై ప్రజలు ఎటువంటి అనుమానాలు చే%శీ%దనవసరం లేదని టిడిపి అరకు నియోజవర్గం ఇన్ చార్జి దున్నదొర తెలిపారు ఇప్పటికే కొన్ని హామీలు నెరవేరాయని అన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని అన్నారు గత వైసిపి ప్రభుత్వం హయంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం చేశారని ఈ పరిస్థితిలో ఎంతో అనుభ నైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన గడులో కి తేస్తున్నారని తెలిపారు.

# గొల్జాం రైతులందరూ ఏకమయ్యారు

## ఎన్నో ఏళ్లుగా తీరని రహదారి కళను నెరవేర్చుకోబోతున్నారు

**లక్కవరపుకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
ఎక్కడైనా ఎంతటి సమస్యను అయిన ఐకమత్యం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని, చేయిచేయి కలిపితే ఎంతటి పెద్ద పని అయినా సులువుగా చేయవచ్చనే సత్యాన్ని గొల్జాంగ్రామ రైతన్నలు నిజం చేసారు ఇంక విషయం లోకి వెళితే గొల్జాం గ్రామం ఎల్ కోట మండలం లోనే పెద్ద గ్రామం ఇక్కడ వ్యసాయం ప్రదాన ఆదాయ వనరుగా రైతులు చేసుకుని



భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు గ్రామములో వందల ఎకరాలలో పంటలు పండిస్తున్నారు పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకుని అమ్ముకోవడమో లేక సొంతానికి వాడుకోవడమొ చేస్తున్నారు అందరి రైతులు లాగానే జామి వారి కల్లాలు, జోగయ్య గారి కల్లాలు, పిన్నింటి వారి కల్లాలు, కన్నయ్య గారి ,కల్లాలు జొన్న పల్లి వారి కల్లాలకి సంబందించిన రైతులు కూడా ఎన్నో వందల ఎకరాల్లో పంటలు పండించినా సరైన రహదారి లేక పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకోలేక కళ్ళం లోని ఉంచేసి అందరి పంటలు పొలం నుంచి బయటకు వెళ్ళాక ఇంటికి తెచ్చుకునే వారు ఇలా రోజులు నెలల తరబడి తమ పంట నిల్వ చేసుకోవాల్సి రావడం తో ఒక్కోసారి పంట



పాడయి పోయి నష్టం వస్తుంది ఎన్నో ఏళ్ళుగా ఇలాగే ఇబ్బంది పడుతూ నష్టపోతున్నారు వీరి తాత తండ్రుల నుంచి ఇదే సమస్య వున్నా గ్రామానికి చెందిన నాయకులు మండల జిల్లా స్థాయిలో ఎన్నో పదవులు చేపట్టినప్పటికీ ఈ సమస్య పరిష్కరానికి చొరవ చూపక పోవడంతో ఇన్నాళ్ళకి మొదటి సారి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయినా తూర్పాటి సంతోసమ్మ రామ కృష్ణ దంపతుల సారధ్యములో ఈ కల్లాలకి చెందిన రైతులు ఏకమయ్యారు కిలో మీటరున్నర రహదారి ఏర్పాటుకు సర్పంచ్ అద్వయయములో నడుం బిగించారు శ్రమదానం చేసి రహదారి కి అవసరమైన భూమిని త్యాగం చేయడం తో పాటు చెట్లు పుట్టలు తొలగించి భూమిని చదును చేసారు ఈ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దృష్టికి సర్పంచ్ ఆధ్వర్యములో రైతులు తీసుకు వెళ్లగా ఆమె కూడా పెద్ద మనసుతో స్పందించి 40 లక్షలు ఈ రహదారి నిర్మాణానికి తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు ఇలా ఎన్నో వందల ఏళ్లనాటి సమస్యను పరిష్కరించడములో ముందడుగు వేసిన సర్పంచ్ గ్రామం లో 1.5 కోట్ల ఖర్చుతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూన్నారు పార్టీ ల కంటే ప్రజల శ్రేయస్సు గ్రామాభివృద్దే ముక్యంగా పని చేస్తున్న గ్రామ సర్పంచ్ సంతోసమ్మ రామ కృష్ణ దంపతుల్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు ఈ అబివృద్ధి కార్యక్రమాలు ఇంతలా జరగడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులకి గ్రామ ప్రజలతో పాటు సర్పంచ్ సంతోసమ్మ దంపతులు కృత్షతలు తెలుపుతన్నారు.

# జాతీయస్థాయి గిరిజన ఆదివాసి సాంస్కృతిక మహోత్సవములు

## గోడపత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, జనవరి 25,మేజర్ న్యూస్ :**
ఫిబ్రవరి 5, 6 తేదీలలో రాజమండ్రి లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎన్.టి.ఆర్ కన్వెన్షన్ ఆడిటోరియం నందు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆదివాసి సాంస్కృతిక మహోత్సవములు గోడ పత్రికలను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలదేనని వారన్నారు.రాజమండ్రి లో జరిగే జాతి స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సములు కార్యక్రమాన్ని గిరిజన విద్యార్థులు, ప్రజలు పాల్గొని ఆదివాసీ సాంప్రదాయాన్ని సంస్కృతులను, ప్రపంచానికి చాటి చెప్పాలని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కె.అక్కులప్పనాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవతు విష్ణునాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.భగవాన్, మన్యం జిల్లా అధ్యక్షులు జి. భవానీప్రసాద్, సెక్రటరీ డి.వెంకటరమణ,చిన్న నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జె ఆర్ పురంను మోడల్ పంచాయతీగా తీర్చి దిద్దుతా

## - సీసీ రోడ్డు ప్రారంభోత్సవం లో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, జనవరి 26, మేజర్ న్యూస్:**
రణస్థలం మండలం జె ఆర్ పురం వేంకటేశ్వర కాలనీ లో 30 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ఈ రోజు ప్రారంభించిన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏళ్ళ తరబడి అభివృద్ధికి నోచుకోని కాలనీ లు ఇప్పుడు ఎన్డీఎ ప్రభుత్వం ఇస్తున్న ఎన్ని ఆర్ధు ఇ జి ఎస్ల తో కొత్త రూపు దిద్దు కుంటాన్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, వేంకటేశ్వర కాలనీ ప్రజల కోరిక మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.జె ఆర్ పురం పంచాయితీను అన్నివిధాలా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో లంక శ్యామల రావు,పిన్నింటి భానోజి నాయుడు, పిసినీ జగన్నాధం, లంక ప్రభాకర్, కుప్పుశెట్టి లక్ష్మణరావు, రౌతు అప్పలనాయుడు,దన్నాన మహేష్,దన్నాన చిరంజీవి,కాయిత రమణ,నారాయణశెట్టి శ్రీనివాసరావు, తిప్పాన బాబూరావు,చిన్న, రమణ తదితరులు ఉన్నారు.

# నేడు రిపబ్లిక్ దినోత్సవం జయప్రదం చేయాలి


**సారవకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నేడు ఆదివారం రిపబ్లిక్ దినోత్సవం శుభ సందర్భంగా మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాల కు పూలమాలలు వేసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహింపబడును ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు హాజరై జయప్రదం చేయాలని ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ కోరారు.

# ఎమ్మెల్యే చేతులు మీదుగా నేను నా జన్మభూమి బుడితి అనే గ్రంథం పుస్తకావిష్కరణ

**సారవకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ నిక్కు అప్పన్న సుమారు 7 దశాబ్దాల కాలంనాటి సాంఘిక సాంస్కృతిక ఆర్థిక రాజకీయ తదితర పరిస్థితులను ఈ తరం వారికి అందించాలనే తపనతో నేను నా జన్మభూమి బుడితి అనే గ్రంథం పుస్తక ఆవిష్కరణ ఎమ్మెల్యే బి రమణమూర్తి చేతులు మీదుగా నేడు ఆదివారం బుడితి హై స్కూల్ వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులు రెడ్ క్రాస్ స్టేట్ వైస్ చైర్మన్ పి జగన్ మోహన్ ఎంపీపీ కూర్మినాయుడు బుడితి హై స్కూల్ కమిటీ శాశ్వత అధ్యక్షులు పొన్నాన బాలకృష్ణ నాయుడు బుడితి సర్పంచ్ పొన్నాల శంకర్రావు రాష్ట్ర బీసీ సెల్ టిడిపి నాయకులు ధర్మాన తేజ్ కుమార్ ఆహ్వాన కమిటీ సభ్యులు విశ్రాంత డ్రిల్ ఉపాధ్యాయులు నిక్కు హరి సత్యనారాయణ డాక్టర్ ధర్మ లక్ష్మినారాయణ పొన్నాల సీతారామ నాయుడు జనసేన పార్టీ నాయకులు తంగి చలపతిరావు తంగి లక్ష్మీనారాయణ రావాడ త్యాగరాజు ఎంపీటీసీ మండ మురళీకృష్ణ డాక్టర్ డి వినోద రావు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## యాత్ర స్థలానికి తీసుకువచ్చేందుకు
# సిరిమాను చెట్టు నరికి వేత

- కార్యక్రమంలో పాల్గొన్న కొండదొర కులస్తులు
- ఆదివారం ఉదయం శంబర యాత్ర స్థలానికి చేర్పివేత
- సోమవారం ఉదయం నుండి సిరిమానుగా మలచనున్న వడ్రంగులు
- సోమవారం సాయంత్రానికి యాత్రస్థలంలో భక్తులకు దర్శనం
- మంగళవారం మూడు గంటలకు సిరిమానోత్సవం
- సిరిమాను తిప్పేందుకు రెండు చక్రాల బండి ఇప్పటికే సిద్ధం.!





**మక్కువ , జనవరి 25, మేజర్ న్యూస్ :-**
ఈనెల 27వ తేదీ సోమవారం నుండి జరగనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన మంగళవారం నాడు సిరిమానోత్సవం నిర్వహించేందుకు కావలసిన తాడి చెట్టును శనివారం నాడు అమ్మవారి వంశానికి చెందిన కొండదొర కులస్తులు పూజలు నిర్వహించి గ్రామంలోకి తీసుకువచ్చేందుకు నరికి వేశారు. సాలూరు మండలం కందుల పదం పొలిమేరలో సిరిమానుతో పాటు గుజ్జు మాను కర్రను రెండు వారాల క్రితమే గుర్తించారు. సిరిమాను కర్రను గుర్తించేందుకు నాలుగైదుచోట్ల పరిశీలించారు. చివరకు సిరిమానుకు అనువైన కర్రను కందుల పదం పొలిమేరలో గుర్తించారు. జాతర సమీపించడంతో శనివారం నాడు గ్రామానికి చెందిన కొండ దొరలు కులస్తులు పూర్వాచరం ప్రకారం గ్రామానికి తీసుకొచ్చేందుకు పొలంలో ఉన్న సిరిమాను చెట్టును నరకి వేశారు. ఆదివారం ఉదయం గ్రామానికి చెందిన పశువుల యేర్లుతో తేరుకొని , శంబర గ్రామస్తులతోపాటు , చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు తమకు ఉన్న మొక్కు బడులు చెల్లించుకునేందుకు సిరిమాను గ్రామంలోకి తీసి రాయడానికి వెళ్తారు. ఆదివారము మధ్యాహ్నం కి సిరిమాను చెట్టును , గుజ్జుమానును యాత్ర స్థలానికి తీసుకువస్తారు. ఇలా తీసుకొచ్చిన సిరిమాను చెట్టుతో పాటు గుజ్జుమాను సోమవారం ఉదయం నుండి గ్రామానికి చెందిన వడ్రంగులు పూర్వ ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం సిరుమానుగా తయారు చేస్తారు.

ఈ సమయంలో గ్రామానికి చెందిన పెద్దలు పిన్నలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సోమవారం సాయంత్రానికి సిరిమాను , సిరిమాను తిప్పే రథం పైకి ఎక్కించి , భక్తుల దర్శనార్థం యాత్ర స్థలములో గల సిరిమాను గద్దె వద్ద ఉంచుతారు. ఇలా ఉంచిన సిరిమాను మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా యాత్రా స్థలంలోనే ఉంచుతారు.

మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు పూజారి సిరిమాను అధిరోహించి , సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ నైదాన తిరుపతిరావు , పంచాయితీ నెంబరు గొట్టాపు కృష్ణమూర్తి తో పాటు పూజారి కుటుంబీకులు , కొండదొర కులస్తులు పాల్గొన్నారు.

## తెర్లాంలో ఘనంగా
# జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**తెర్లాం జనవరి 25( మేజర్ న్యూస్ ) :**
జాతీయ ఓ టరు దినోత్సవం సందర్భంగా తెర్లాం లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.. మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి గ్రామంలోకి భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్విని




చేసుకోవాలని భారత పౌరునిగా ఓటు హక్కు పొందాలని తాసిల్దార్ హేమంత్ కుమార్ పిలుపునిచ్చినారు . తమ ఓటు హక్కు జీవితాన్నే మంచి మార్గాన్ని నడిపించేందుకు ఉపయోగపడుతుందని ఓటు విలువ తెలుసుకొని వాటర్ గా మీ బాధ్యతలు నిర్వహించుకోవచ్చునని ఆయన సూచించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ఓటు హక్కు ఎంతో అవసరమన్నారు .అందుకు 18 ఏళ్లు నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కు కోసం నమోదు చేయించుకోవాలని తద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు .అనంతరం పిల్లలకు పలు రకాల ఆటల పాటల పోటీలు రంగవల్లికలు పోటీలు నిర్వహించే గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు .అదేవిధంగా ఓటు హక్కు కలిగిన వయోవృద్ధులను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో వారితోపాటు సివిల్ సప్లై డి టి స్వర్ణలత తెర్లా – జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ రమేష్ మండల రెవెన్యూ పరిషత్ అధికార అనధికారులు వీఆర్వోలు గ్రామ రెవెన్యూ సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు
# అభివృద్ధే ధ్యేయం



**బాడంగి, జనవరి 25, మేజర్ న్యూస్:**
ప్రభుత్వం పాడి రైతులు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం సతీష్ కుమార్ నాయుడు అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో రావివలస, గూడేపు వలస గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు 178 అనారోగ్య పశువులకు చికిత్సలు, 560 ఆవులు దూడలు మేకలు, గొర్రెలు కు నట్టల నివారణ మందులు ,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ, 80 చూడి తనిఖీలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పశు వైద్య సిబ్బంది మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ఓటు హక్కుపై
# అవగాహన ఉండాలి

**బాడంగి, జనవరి 25, మేజర్ న్యూస్:**
విద్యార్థి దశ నుండి ఓటు హక్కుపై అవగాహన ఏర్పారుచుకోవాలి అని ఎన్ ఎస్ ఎస్ పిఓ డి సూర్యనారాయణ అన్నారు శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15వజాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, డిబేట్, పాటల పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు దీని లో విజేతలకు తాసిల్దార్ కే సుధాకర్ చేతులు మీదుగా అవార్డులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం




ప్రజాస్వామ్య దేశమని ఓటు అనే ఆయుధంతో మంచి ప్రభుత్వాన్ని ప్రజలే ఎన్నుకుంటారని ఓటు హక్కు ప్రాధాన్యతను మరియు ఓటు నమోదు గురించి విద్యార్థులకు వారు వివరించి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వీఆర్వో ఆర్ వెంకటరమణ అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి

**పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడి.. సిర్సువాడ లోప్రారంభించిన పశువైద్య శిభిరం**

**కొత్తూరు జనవరి 25(మేజర్ న్యూస్) :**
కూటమి ప్రభుత్వ హయాం లో పాతపట్నం నియోజకవర్గం లోపాడిపరిశ్రమ అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టం చేశారు. కొత్తూరు మండలం లోని సిర్సువాడ గ్రామంలో ఏర్పాటు చేసినపశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కేంద్రప్రభుత్వం 90 శాతం యన్ ఆర్ జి యస్ నిధులు,10 శాతం రైతులు భాగస్వామ్య నిధులతో పాడిపరిశ్రమ అభి వృద్ధికి గోకులాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాలు ప్రజలు వినోయోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ శిబిరాలలో పశు వులకు టాగింగ్ చేసుకోవాలని అన్నారు.పశువు లకు గాలికుంటు వ్యాదులు రాకుండా ఉండేందుకు టీకాలు వేయించుకొన్నప్పుడే వ్యాధులను నివారించ




వచ్చునని తెలియజేశారు.పాడి పశువులు పెంపకం దారులకు పశువైద్య సేవలు అందించేందుకు పశువైద్యశాకాధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రైతులకు మందులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పశుసంవర్ధక శాఖ డెప్యూటీ డైరక్టర్ పి రామ్మోహనరావు, ఇ ఓ డి యల్ డి ఓ సిహెచ్ సత్యప్రకాష్, ఎ డి డి యల్ కిషోర్ కుమార్ , ఎ డీలు సుబ్రహ్మణ్యం నారాయణరావు, శ్రీనివాసరావు, అనిల్, పశు వైద్య సిబ్బంది, మండల పరిషత్ నేత యల్ తులసీ వరప్రసాదరావు,కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ పొత్తర కొండ మోహనరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, ఆగతముడి అరున్ కుమార్ మాతల గాంధీ,అరుఓలు దశరథరావు, ఎద్దు దాసు నాయుడు, లోతుగెడ్డ తాతబాబు, సర్పంచ్ పోలినాయుడు, ముగితి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో పందెం కోళ్ళు వేలం..




**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్:**
సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన కోడిపందాలపై దాడు నిర్వహించిన నరసన్నపేట పోలీసులు రెండు కోడిపుంజులను ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. నరసన్నపేట న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం వేలంపాట నిర్వహించారు. మొదటి కోడిపుంజు రెడ్డికి పేటకు చెందిన సిల్లా రాంబాబు 1700లకు , రెండువకోడి పుంజు ఉప్పినవలస కు చెందిన సవాలాపురపు అప్పన్న 2500 లకు వేలంపాటలో పాడుకున్నారు. పోలాకి ఎస్సై రంజిత్, వీఆర్వోలు అఖిల , వెంకటరావు పర్యవేక్షణలో ఈ వేలంపాట నిర్వహించగా సుమారు 30 మంది వరకు పాల్గొన్నారు.

# ఇంటి పెరట్లో పీకేసిన మొక్కలు

**మొక్కలను పీకి.. ఇంటిని విధ్వంసం చేశారంటూ బాధితురాలు ఆవేదన**
**జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు నరసయ్యమ్మ**

**పూసపాటిరేగ, జనవరి 25, మేజర్ న్యూస్:**
మండలంలోని పతివాడ పంచాయతీ మత్స్యకార గ్రామమైన బర్రిపేట గ్రామానికి చెందిన బర్రి నరసయ్యమ్మ ఇంటి పెరట్లో ఉన్న మొక్కలతో పాటు, ఇంటి వరండాలో ఉన్న వంట సామాగ్రిని సమీప బంధువులు విధ్వంసం చేయడంతో బాధితురాలు నరసయ్యమ్మ పోలీస్ స్టేషన్లో శనివారం ఆశ్రయించింది. బాధితురాలు అందించిన వివరాల ప్రకారం తన స్వగృహానికి పక్కన ఉన్న తమ సమీప బంధువులైన కొమర నిలాఖరి, కొమర పైడిరాజు, బర్రి చిన్న కొర్లయ్య దండ ధన తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో దాడి దాడి చేసి పెరటిలో ఉన్న మొక్కలను పీకేయడంతో పాటు వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులను కూడా



విధ్వంసం చేశారని బాధితురాలు నరసయ్యమ్మ తన ఆవేదనను వ్యక్తం చేసింది. తన భర్త కొర్లయతో పాటు తన కుమారుడు సముద్రపు వేటకు వెళ్లే సమయంలో అతను చూసి తన ఇంటిపై దాడి చేశారని నాలుగు నెలల కిందట వేసిన కొబ్బరి మొక్కలతో పాటు బొప్పాయి, జామ మొక్కలను కూడా పీకి తన గృహంపై దాడి చేయడం వలన తమ కుటుంబానికి ప్రాణాపాయం ఉందంటూ బాధితురాలు నరసయ్యమ్మ తన ఆవేదనను వ్యక్తం చేసింది. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయించి న్యాయం కోరుతానని, అప్పటికి పోలీసుల స్పందించుకుంటే న్యాయం కోసం గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడబోనని బాధితురాలు నర్సి అమ్మ చెబుతూ కన్నీటి పర్యంతమైంది.

# జాతీయ ఓటర్ల దినోత్సవం




**పాలకొండ, జనవరి 25,మేజర్ న్యూస్**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రిన్సిపాల్ వేమూరి హరగోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరగోపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలని, ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ఒక వజ్రాయుధముగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లేకుండా నిజాయితీగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రతి విద్యార్థి వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వరరావు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల నుండి ఆర్టీసీ డిపో మీదుగా యలన్ జంక్షన్ వరకు విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంతకుముందు ఓటర్ల దినోత్సవ సందర్భంగా వ్యాసరచన వక్రత్వపు పోటీలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు స్థానిక తాసిల్దార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు, వ్యాయామ అధ్యాపకులు నాగభూషణరావు, గోవిందరావు, పైల శంకర్రావు గిరిబాబు, మాణిక్యరాజ, విజయరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటే వజ్రాయుధం

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**
**- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్ న్యూస్:**
సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం ఓటు అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బాపూజీ కళామందిర్ లో 15వ జాతీయ వాటర్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే లభిస్తుందని తెలిపారు. ఓటరుగా దేశ రాజకీయ వ్యవస్థనే



మార్చే అవకాశం ఉన్నందుకు మనమందరం గర్వించాలన్నారు. ఓటు హక్కు నమోదు వినియోగంపై అవగాహన కల్పించే దిశగా యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓటు హక్కు పై చైతన్యం కలిగి సరైన ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు నమోదు కార్యక్రమం ఓ ఉద్యమంలా సాగాలని ఆకాంక్షించారు. మనం సరైన ప్రజాప్రతిదిని ఎన్నుకోకుంటే ఫలితం ఎలా ఉంటుందో గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకోవాలని తెలిపారు. రాజ్యాంగం ప్రతీ ఒక్కరికి కల్పించిన హక్కు ఓటుహక్కు అని, దానిని అందరూ పొందాలని పిలుపునిచ్చారు. ఈయేడు నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్తో వేడుకలు జరుగుతున్నాయన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డును అందజేసారు. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 27న ఎన్నాళ్లో వేచిన హృదయం

**విశాఖపట్నం, జనవరి 24, మేజర్ న్యూస్ :-**
జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోందని . ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుందని ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు.బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, జీ తెలుగులో ప్రసారం కానున్నదని ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు.
ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైందన్నారు.

# గణతంత్ర దినోత్సవం జయప్రదం చేయాలి

## మాజీ డిప్యూటీ సీఎం కృష్ణ దాస్

**సారవకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
నరసన్నపేట వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నందున జాతీయ పతాకావిష్కరణ డిప్యూటీ సీఎం వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అందరూ హాజరు మాజీ డిసిఎం కృష్ణదాస్ కోరారు.

# ప్రజాస్వామ్య విజయానికి ఆక్షిజన్ వంటిది ఓటు హక్కు

**సంతబొమ్మాళి, జనవరి25,మేజర్ న్యూస్:**
ప్రజాస్వామ్యం లో ఓటు వజ్రాయుధం అని, ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో జీవుల మనుగడకు ఆక్షిజన్ ఎంత



అవసరమో, ప్రజాస్వామ్య విజయానికి ఓటు హక్కు అంత ఆవశ్యకమైనదని తెలియజేసే విధంగా విద్యార్థులు 2 ఆకృతిలో వినూత్న పద్దతిలో మానవ హారంగా ఏర్పడి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ ప్రజలు చైతన్యవంతులై ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య విజయానికి వారధులు కావాలని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు విద్యార్థులు చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా "ప్రజాస్వామ్యానికి ఆక్షిజన్ ఓటు" అను అంశం మీద వ్యాస రచన, "నేనే ముఖ్యమంత్రి నయితే" అను అంశం మీద డిబేటింగ్ , క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు,ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాథ రావు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, పాల్గొన్నారు.

# నౌపడలో పందులు స్వైర విహారం

## - పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయని ఆవేదన



**సంతబొమ్మాళి, జనవరి 25,మేజర్ న్యూస్ :**
మండలంలో నౌపడ గ్రామంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందులు పిల్లలతో కలిసి రోడ్లపై, వీధిలలో, జననివాసాల చుట్టూ సంచరిస్తూ ప్రజలకు, స్కూల్ పిల్లలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పందులు సంచారంతో పలు వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవలకాలంలో నౌపడలో లేని పందులు ఆకస్మికంగా గుంపులుగా పందులు ఎలా వచ్చాయని గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పందుల పెంపకదారులు జననివాసాల్లోకి వదిలేస్తూ ప్రజారోగ్యానికి కీడు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పందుల పెంపకం దారుల పై తగు చర్యలు తీసుకొని పందుల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటర్లుగా నమోదు కావాలి

## - ఓటరు నమోదు పై యువతీ యువకులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

## - బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు

**బొబ్బిలి, జనవరి 25 మేజర్ న్యూస్:**
18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరు గా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు.ఈ మేరకు శనివారం బొబ్బిలి ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కాలేజీలో, 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డిఓ రామ్మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం సీనియర్ ఓటర్ రెడ్డి సింహాచలం ను ఆర్డీవో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకుల కు ఓటరు నమోదు పై అవగాహన కలిగించేందుకు బిఎల్ఓలు, సంబంధించిన అధికారులు, సిబ్బంది అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా వివిధ కాంపిటేషన్లో గెలుపొందిన విద్యార్థినిలకు అప్రిషియేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గౌరి శంకర్రావు, కళాశాల ప్రతినిధులు వాసు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ కాలనీ అక్రమాలు, భూ కబ్జాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

## నకిలీ ఇళ్ల పట్టాలు తయారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. సిపిఐ నాయకులు డిమాండ్

**బొబ్బిలి జనవరి 25:మేజర్ న్యూస్:**
ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి భూ కబ్జాల పై రెవెన్యూ యంత్రాంగం సమగ్ర దర్యాప్తు నిర్వహించి నకిలీ పట్టాలు తయారు చేస్తున్న వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో గతంలో కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వారి ఇష్టానుసారంగా పెద్ద పెద్ద డూప్లెక్స్ ఇల్లు నిర్మించి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపించారు. నకిలీ ఇళ్లపట్టాలను పక్కా ఆధారాలతో సీపీఐ పార్టీ నాయకత్వం ఎమ్మార్వో కి ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆ నకిలీ పట్టాలపై దర్యాప్తు జరగలేదని తెలిపారు. దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు దొంగ ఇల్లు పట్టాలను సృష్టించి ఇందిరమ్మ కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రమణలు చేసి అమ్ముకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన తక్షణమే స్పందించి ఇందిరమ్మ కాలనీలోజరుగుతున్నటువంటి భూకబ్జాలు నకిలీ ఇళ్ల పట్టాల



వ్యవహారంపై కఠినమైన చర్యలు తీసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. సిపిఐ పట్టణ నాయకులు పాలూరు కృష్ణ పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఎమ్మెల్యే మత్స్యలింగం హెచ్చరిక

**అరకులోయ, జనవరి 25, మేజర్ న్యూస్:**
విధి నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే చర్యలు తీసుకుంటామని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం హెచ్చరించారు.నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల,టోకూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలను ఎమ్మెల్యే ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. పాఠశాలల నిర్వహణ రికార్డులను పరిశీలించిన ఆయన ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా అనంతగిరి బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ఆహార నాణ్యతను పరిశీలించి విద్యాభ్యాసం చేస్తున్న బాలికలకు నాణ్యమైన ఆహారం అందించాలని పాఠశాలల నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన,విద్యాబోధనలో అలసత్వం ప్రదర్శించిన ఉపాధ్యాయులను ఉపేక్షించేది లేదన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో బాధ్యత గల ఉపాధ్యాయులు తప్పు చేస్తే శాఖపరమైన చర్యలకు బాధ్యులు కాక



తప్పదని ఆయన హెచ్చరించారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని గుర్తెరిగి గురువులు పాఠ్యాశాలను క్రమపద్ధతిలో బోధించి విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు,తల్లిదండ్రులదేని శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీపీ శెట్టి. నీలవేణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటే వజ్రాయుధం

**మెలియాపుట్టి. జనవరి 25. మేజర్ న్యూస్ :**
ఓటు వజ్రాయుధం వంటిదని మెలియాపుట్టి తాసిల్దార్ బి .పాపారావు అన్నారు.. శనివారం ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్లు జంక్షన్ వరకు ఓటు హక్కు.. వినియోగంపై పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఎన్నికల కమిషన్ ఓటుహక్కు కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకొని భాగస్వాములు




కావాలన్నారు. స్వాతంత్రం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందని, ప్రతి ఒక్కరికి ఓటు ప్రాముఖ్యత తెలియజేసేందుకు భవిష్యత్ బాధ్యతను నిర్వహించి దేశానికి సేవ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రావు, మనోహర్ రావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ .అప్పారావు, రెవెన్యూ అధికారులు, మహిళా పోలీస్ భారతి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదపరిరక్షణకు వైద్య శిబిరాలు

**రామభద్రపురం. జనవరి25,మేజర్ న్యూస్:**
పశు సంపద పరిరక్షణకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు ఆరిక తోట పశు వైద్యాధికారి సురేష్ కుమార్ తెలిపారు స్థానిక పశువు ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన శిబిరాల్లో నిర్వహించిన వివిధ పశువులకు గర్భకోస



చికిత్స వ్యాధి నిర్ధారణ పరీక్షలు కృత్రిమ గర్భధారణ మందులు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పశుగణాభివృద్ధి సమస్తవారు సౌజన్యంతో ఈనెల 18 నుంచి 30 వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని సేవలు రైతుల వినియోగించుకోవాలని పశువులను ఆసుపత్రి వద్దకు తీసుకువచ్చి ఉచితంగా పరీక్ష నిర్వహించుకోవాలని సూచించారు ఉచితంగామందులుచేస్తామని ఆయన అన్నారు ఉపాధి హామీ పథకం ద్వారారాయితీపై గోకులం నిర్మాణాలు శశాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు బహు వార్షికపశుగ్రాసాలు చాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు జనసేన నేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొంతలకోటి, కోమలపల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలిరూరల్,జనవరి 25:మేజర్ న్యూస్:**
కింథలవానిపేట లో కొద్దిరోజుల క్రితం క్యాన్సర్ తో మరణించినటువంటి బొంతల కోటి చినఅప్పల నాయుడు అలాగే హఠాత్తుగా మరణించిన టువంటి కోమపల్లి కృష్ణ కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు పరామర్శించారు.వారి ఇరువురు కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు తమ్మిరెడ్డి దామోదర్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడు బాధ్యత..

**నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్:**
నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. శనివారం ఎన్నికల అధికారిని ఎం.లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కు పొందడం ప్రతి పౌరుడి బాధ్యత సూచించారు. ఓటును అమ్ముకోవద్దని, రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్, మండల అధికారులు ఈ సందర్భంగా ఎన్నికల ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ,మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా ఓటర్ల దినోత్సవం సీనియర్ ఓటర్లకు సన్మానాలు

## తాసిల్దార్ ఆకుల సులోచన రాణి

**రామభద్రపురం, జనవరి25,మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో శనివారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆకుల సులోచన రాణి ఆధ్వర్యంలో15వ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించరు అనంతరంబైపాస్ రోడ్డు వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు ప్రజలకు ఓటుఒక ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు






వినియోగించుకోవాలని ఆమె కోరారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్లకు దుసాలువతో సత్కరించారు అలాగే ఈ ఓటర్ దినోత్సవం పై ఏర్పాటుచేసినవ్యాచరచన వక్తత్వ పోటీలు విజేతలకు బహుమతులు ప్రశ్నాపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ లెక్చరర్ శంకర్రావు ఓటర్ దినోత్సవం గురించి ఒక పాట పాడి అందరు. నిఆకొట్టుకున్నారుఈ సమావేశంలో హెచ్ డి టి గిరిధర్ ఏ ఎస్ ఐ ఆర్ అప్పారావు కానిస్టేబుల్ నాగార్జున రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

**మెలియాపుట్టి. జనవరి 25. మేజర్ న్యూస్ :**
కలుషిత వాతావరణం నుండి రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని జడ్పీ సీఈఓ.ఎల్. వి.ఎన్. శ్రీధర్ రాజా





పిలుపునిచ్చారు. శనివారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలను కూడా నిర్వహించాలని ఆదేశించారు. కొసమాల, వసుంధర పాఠశాలలను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు చేస్తున్న బోధనలు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించారు. మండల అభివృద్ధి పనులపై అధికారులు తో సమీక్షించారు . ఆయనతో పాటు ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్ , ఉపాధి ఏపీవో రవి, ఎంఈఓ ఎస్ .దేవేంద్రరావు, ఏవో రాజేశ్వరమ్మ,ఈవో పి ఆర్ డి .తారకేశ్వరి, మురళి ,శాంతి తదితరులు ఉన్నారు.


# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను నాశనం చెయ్యొద్దు - ఆప్టా

**బొబ్బిలిరూరల్, జనవరి 25:మేజర్ న్యూస్:**
గత ప్రభుత్వం జి ఓ 117 ద్వారా రాష్ట్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లను పూర్తిగా నాశనం చేసింది అనే విషయం అందరికీ తెలుసు. అట్టి ప్రభుత్వమే జి ఓ 117 కు సవరణ చేస్తూ ప్రాథమిక పాఠశాల లో 1:20 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి దాటిన తర్వాత రెండవ టీచర్ పోస్టు ను ఇచ్చింది. ఐన గ్రామీణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నమోదు తగ్గి, ప్రవేట్ పాఠశాల దారి పట్టారు. జి ఓ 117 రద్దు చేసి మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఐన మరల ఫౌండేషన్ పాఠశాల పేరు తొ విద్యా హక్కు చట్టం పేరు చెప్పి 1:30 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఏర్పాటు చేయడం దారుణం. దీని వలన మోడల్ స్కూల్ పరిస్థితి బాగున్న ఏకోపాధ్యాయా ప్రాథమిక పాఠశాలలు ఎక్కువ కావడం జరుగుతుంది.




కాబట్టి ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాల లో కూడా 1:20 దాటిన తరువాత రెండో పోస్టు మంజూరు చేసి రాష్ట్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కాపాడవలసింది గా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి కి లేఖ ద్వారా ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు కోరటం జరిగింది.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవము బారి ర్యాలీ



**లక్కవరపుకోట, జనవరి25,మేజర్ న్యూస్:**
మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని తహసీల్దార్ ప్రసాద రావు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా కె జి బి వి స్కూల్ విద్యార్థినీలతో ఓటు హక్కు యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు అలాగే కార్యలయ ఆవరణలో ప్రత్యేక సభ ఏర్పాటు చేసి ఎన్నో ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసిన సీనియర్ ఓటర్లను ఎన్నికల విధుల్లో పాల్గొన్న అదికారులను బి ఎల్ ఓలను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రజాస్వామ్యములో రాజ్యాంగం ద్వారా 18 ఎల్ నిండిన ప్రతిఒక్కరికి లభించే ఓటు హక్కు విలువను దీని ద్వార్షా ఎటువంటి




నాయకుల్ని ఏ విధంగా ఎన్నుకోవచ్చో వివరించారు మనకి ఓటు హక్కు ఉంటేనే నాయకులూ విలువ ఇస్తారు అని కనుక ప్రతి ఒక్కరు 18 ఏళ్ళు నిండగానే ఓటరు గా నమోదు కావాలని మంచి నాయకున్నీ ఎన్నుకోవడం ద్వారా మన ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమము లో డి టి రమెస్ ఆర్ ఐ సన్యాసిరావు వి ఆర్ ఓ లు బి ఎల్ ఓ లు ఇతర అదికార్లు ఓటర్లు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

- ప్రమాదం జరిగితే మాకేంటి: ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం



**బొబ్బిలి, జనవరి 25: మేజర్ న్యూస్:**
ఈ గుంతను గమనించక సాయినగర్ కు చెందిన జయకుమార్ అనే రిటైర్డ్ ఉద్యోగి బైక్ పై వస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఆయన చెయ్యి విరిగి పోవడంతో విశాఖ కేర్ లో చికిత్స పొందుతున్నట్లు కె. అదృష్టకుమార్ తెలిపారు. బొబ్బిలి – పార్వతీపురం– రామభద్రపురం రాష్ట్రీయ రహదారి అత్యంత ప్రమాదకరంగా ఉంది. వాహనదారులు బిక్కు బిక్కు మంటూ ప్రయాణం సాగిస్తున్నారు. మరి అధికారులు ఎప్పుడు దయ తలుస్తారో ఇంకెన్ని ప్రమాదాలు, అపాయాలు జరగాలో! చూద్దాం.

## తప్పి పోయిన బాలికను కొద్ది గంటల్లోనే పట్టుకొని తల్లికి క్షేమంగా అప్పగించిన పాతపట్నం పోలీసులు

**పాతపట్నం మేజర్ న్యూస్: జనవరి 25:**
పాతపట్నం మండలం బూరగాం గ్రామానికి చెందిన లొడ్డి స్వాతి, సోమేశ్వర రావు దంపతుల 3 కుమార్తె అయిన లాస్య వారి గ్రామంలోనే 5వ తరగతి చదువుతున్నట్లు ఈ రోజు ఉదయం స్కూల్ కి వెళ్లి సుమారు 9.30 గంటల సమయంలో మూత్ర విసర్జనకి అని స్కూల్ నుంచి బయటకి వచ్చి తిరిగి స్కూల్ కు వెళ్ళనట్లు టీచర్స్ తల్లి అయిన స్వాతికి చెప్పినట్లు గ్రామంలో వెతకగా ఎక్కడ ఆచూకీ లేకపోవటంతో వెంటనే పాతపట్నం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీస్ వారు సిబ్బందిని పలు బృందాలుగా ఏర్పడి తప్పిపోయిన బాలిక కోసం గాలింపు చేపట్టగా సీసీ కెమెరాలు సహాయంతో బాలిక బస్సులో వెళ్లినట్లు గుర్తించి ఆఖరుగా విజయనగరం బస్టాండ్ వద్ద ఉన్నట్లు ఆచూకీ తెలిసి సురక్షితంగా తెచ్చి బాలిక తల్లి స్వాతికి అప్ప గించినట్లు పాతపట్నం పోలీస్ అధికారులు మీడియాకి తెలియజేశారు.త్వరిత గతిన బాలికనీ పట్టుకోవడంతో పోలీస్ సిబ్బందికి అధికారులు అబినందనలు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ పంచ థామ క్షేత్రానికి రూ. 3 లక్షలు
# హనుమాన్ విగ్రహం, శివలింగాలు వితరణ

**కోటబొమ్మాళి, జనవరి 25, మేజర్ న్యూస్:**
కోటబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లా లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భీమిలి సద్గురు సేవాశ్రమం ధర్మకర్త సాయిరాం స్వామి 3 లక్షలు రూపాయలు వెచ్చించి పవిత్ర పంచథామ క్షేత్రంలో 15 అడుగులు హనుమాన్ స్వామి వారి సిమెంట్ విగ్రహం తో పాటు, శ్రీ పంచ థామక్షేత్రం, చిన్న హరిశ్చంద్రపురం వారి లక్ష శివలింగాలు ప్రతిష్ట మహాసకల్పం లో భాగంగా తన వంతు భాగస్వామ్యంగా 5 శివలింగాలు ప్రతిష్ట చేయటానికి ముందుకు రావడం జరిగింది, అలాగే సద్గురు సేవాఆశ్రమం ద్వారా సాయిరాం స్వామీజీ హిందు సమాజ సేవ నిమిత్తం తన జీవితం మొత్తం హిందు ధర్మ ప్రచారం కోసం అంకితం చేసి, హిందు ధర్మ ప్రచారం, అభివృద్ధి లో భాగంగా వెనుక బడిన గిరిజన ప్రాంతాలు లో హిందు దేవి, దేవతలు ఆలయాలు 1000 వరకు నిర్మించాలి అని మహా సంకల్పం చేయటం జరిగింది.అలాగే తన సంకల్పంలో భాగంగా ఇప్పటి వరకూ వెనక బడిన మరియు గిరిజన ప్రాంతాలు లో 982 దేవి దేవతలు ఆలయాలు, విగ్రహాలు ఏర్పాటు చేయటం జరిగింది.అలాగే స్వామిజీగారు వారి సంకల్పం నెరవేరే దిశగా శ్రీ పంచ థామ క్షేత్రం చిన్నహరిశ్చంద్ర పురం గురించి తెలుసుకొని క్షేత్ర ప్రాంగణంలో హనుమాన్ విగ్రహం మరియు , 5 శివలింగాలు ప్రతిష్ట చేయటానికి ముందుకు రావడం జరిగింది. స్వామివారి కోరిక మేరకు శ్రీ పంచదామ క్షేత్రంలో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయడానికి చిన్నహరిశ్చంద్ర పురం వారు అంగీకారం తెలియజేసినట్లు పంచదామా క్షేత్ర అధికార ప్రతినిధి ఉప్పాడ కనకరాజు గారు మీడియా సమక్షం లో తెలియ చేశారు.అలాగే వెనుక బడిన గిరిజన ప్రాంతాలు లో దేవీ దేవతలు ఆలయాలు నిమిత్తం సిమెంట్ మరియు రాతి విగ్రహాలు అవసరమైన ఎడల శ్రీ సాయిరాం స్వామిజీ గారిని 9848649067 కి సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# గొల్జాం రైతులందరూ ఏకమయ్యారు

## ఎన్నో ఏళ్లుగా తీరని రహదారి కలను నెరవేర్చుకోబోతున్నారు

**లక్కవరపుకోట, జనవరి 25: మేజర్ న్యూస్:**
ఎక్కడైనా ఎంతటి సమస్యను అయిన ఐకమత్యం ద్వారా పరిష్కరించుకోవచచ్చు అని, చేయిచేయి కలిపితే ఎంతటి పెద్ద పని అయినా సులువుగా చేయవచ్చనే సత్యాన్ని గొల్జాంగ్రామ రైతన్నలు నిజం చేసారు ఇంక విషయం లోకి వెళితే గొల్జాం గ్రామం ఎల్ కోట మండలం లోనే పెద్ద గ్రామం ఇక్కడ వ్యసాయం ప్రదాన ఆదాయ వనరుగా రైతులు కష్టం చేసుకుని భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు గ్రామములో వందల ఎకరాలలో పంటలు పండిస్తున్నారు పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకుని







అమ్ముకోవడమో లేక సొంతానికి వాడుకోవడమొ చేస్తున్నారు అందరి రైతులు లాగానే జామి వారి కల్లాలు, జోగయ్య గారి కల్లాలు, పిన్నింటి వారి కల్లాలు, కన్నయ్య గారి కల్లాలు, జొన్న పల్లి వారి కల్లాలకి సంబందించిన రైతలు కూడా ఎన్నో వందల ఎకరాల్లో పంటలు పండించినా సరైన రహదారి లేక పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకోలేక కళ్ళం లోని ఉంచేసి అందరి పంటలు పొలం నుంచి బయటకు వెళ్ళాక ఇంటికి తెచ్చుకునే వారు ఇలా రోజులు నెలల తరబడి తమ పంట నిల్వ చేసుకోవాల్సి రావడం తో ఒక్కోసారి పంట పాడయి పోవడమే కాక గిట్టుబాటు ధర దొరకక నష్టం వస్తుంది. ఎన్నో ఏళ్ళుగా ఇలాగే ఇబ్బంది పడుతూ నష్టపోతున్నారు వీరి తాత తండ్రుల నుంచి ఇదే సమస్య వున్నా గ్రామానికి చెందిన నాయకులు మండల జిల్లా స్థాయిలో ఎన్నో పదవులు చేపట్టినప్పటికీ ఈ సమస్య పరిష్కరానికి చొరవ చూపక పోవడంతో ఇన్నాళ్ళకి మొదటి సారి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తూర్పాటి సంతోషమ్మ రామ కృష్ణ దంపతుల సారధ్యములో ఈ కల్లాలకి చెందిన రైతులు ఏకమయ్యారు 2 కిలోమీటర్ల మేర రహదారి ఏర్పాటుకు సర్పంచ్ ఆధ్వర్యంలో నడుం బిగించారు శ్రమదానం చేసి రహదారి కి అవసరమైన భూమిని త్యాగం చేయడంతో పాటు చెట్లు పుట్టలు తొలగించి భూమిని చదును చేసి రోడ్డు ఫార్మషన్ చేసుకున్నారు. ఈ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దృష్టికి సర్పంచ్ ఆధ్వర్యములో రైతులు తీసుకు వెళ్లగా ఆమె కూడా పెద్ద మనసుతో స్పందించి 40 లక్షలు ఈ రహదారి నిర్మాణానికి తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు ఇలా ఎన్నో వందల ఏళ్లనాటి సమస్యను పరిష్కరించడములో ముందడుగు వేసిన సర్పంచ్ గ్రామంలో 1.5 కోట్ల ఖర్చుతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూన్నారు పార్టీ ల కంటే ప్రజల శ్రేయస్సు గ్రామాభివృద్దే ముక్యంగా పని చేస్తున్న గ్రామ సర్పంచ్ సంతోసమ్మ రామ కృష్ణ దంపతుల్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు ఈ అబివృద్ది కార్యక్రమాలు ఇంతలా జరగడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులకి గ్రామ ప్రజలతో పాటు సర్పంచ్ సంతోసమ్మ దంపతులు కృత్ణతలు తెలుపుతన్నారు

# గొల్జాం రైతులందరూ ఏకమయ్యారు

## ఎన్నో ఏళ్లుగా తీరని రహదారి కలను నెరవేర్చుకోబోతున్నారు







**లక్కవరపుకోట, జనవరి 25, మేజర్ న్యూస్:**
ఎక్కడైనా ఎంతటి సమస్యను అయిన ఐకమత్యం ద్వారా పరిష్కరించుకోవచచ్చు అని, చేయిచేయి కలిపితే ఎంతటి పెద్ద పని అయినా సులువుగా చేయవచ్చనే సత్యాన్ని గొల్జాంగ్రామ రైతన్నలు నిజం చేసారు ఇంక విషయం లోకి వెళితే గొల్జాం గ్రామం ఎల్ కోట మండలం లోనే పెద్ద గ్రామం ఇక్కడ వ్యసాయం ప్రదాన ఆదాయ వనరుగా రైతులు కష్టం చేసుకుని భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు గ్రామములో వందల ఎకరాలలో పంటలు పండిస్తున్నారు పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకుని అమ్ముకోవడమో లేక సొంతానికి వాడుకోవడమొ చేస్తున్నారు అందరి రైతులు లాగానే జామి వారి కల్లాలు, జోగయ్య గారి కల్లాలు, పిన్నింటి వారి కల్లాలు, కన్నయ్య గారి కల్లాలు, జొన్న పల్లి వారి కల్లాలకి సంబందించిన రైతలు కూడా ఎన్నో వందల ఎకరాల్లో పంటలు పండించినా సరైన రహదారి లేక పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకోలేక కళ్ళం లోని ఉంచేసి అందరి పంటలు పొలం నుంచి బయటకు వెళ్ళాక ఇంటికి తెచ్చుకునే వారు ఇలా రోజులు నెలల తరబడి తమ పంట నిల్వ చేసుకోవాల్సి రావడం తో ఒక్కోసారి పంట పాడయి పోవడమే కాక గిట్టుబాటు ధర దొరకక నష్టం వస్తుంది. ఎన్నో ఏళ్ళుగా ఇలాగే ఇబ్బంది పడుతూ నష్టపోతున్నారు వీరి తాత తండ్రుల నుంచి ఇదే సమస్య వున్నా గ్రామానికి చెందిన నాయకులు మండల జిల్లా స్థాయిలో ఎన్నో పదవులు చేపట్టినప్పటికీ ఈ సమస్య పరిష్కరానికి చొరవ చూపక పోవడంతో ఇన్నాళ్ళకి మొదటి సారి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తూర్పాటి సంతోషమ్మ రామ కృష్ణ దంపతుల సారధ్యములో ఈ కల్లాలకి చెందిన రైతులు ఏకమయ్యారు 2 కిలోమీటర్ల మేర రహదారి ఏర్పాటుకు సర్పంచ్ ఆధ్వర్యంలో నడుం బిగించారు శ్రమదానం చేసి రహదారి కి అవసరమైన భూమిని త్యాగం చేయడంతో పాటు చెట్లు పుట్టలు తొలగించి భూమిని చదును చేసి రోడ్డు ఫార్మషన్ చేసుకున్నారు. ఈ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దృష్టికి సర్పంచ్ ఆధ్వర్యములో రైతులు తీసుకు వెళ్లగా ఆమె కూడా పెద్ద మనసుతో స్పందించి 40 లక్షలు ఈ రహదారి నిర్మాణానికి తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు ఇలా ఎన్నో వందల ఏళ్లనాటి సమస్యను పరిష్కరించడములో ముందడుగు వేసిన సర్పంచ్ గ్రామంలో 1.5 కోట్ల ఖర్చుతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూన్నారు పార్టీ ల కంటే ప్రజల శ్రేయస్సు గ్రామాభివృద్దే ముక్యంగా పని చేస్తున్న గ్రామ సర్పంచ్ సంతోసమ్మ రామ కృష్ణ దంపతుల్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు ఈ అబివృద్ది కార్యక్రమాలు ఇంతలా జరగడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులకి గ్రామ ప్రజలతో పాటు సర్పంచ్ సంతోసమ్మ దంపతులు కృత్ణతలు తెలుపుతన్నారు.

# ఓ ప్రైవేటు స్కూల్లో అధనం ఫీజు వసూలు

**పాతపట్నం మేజర్ న్యూస్: జనవరి 25:**
ప్రైవేటు పాఠశాలలో ఫైన్ ఫీజు ఎక్కువగా తీసుకున్నారని పాతపట్నం శివశంకర్ కాలనీకు సోమెశ్వరరావు చెందిన ఆరోపించారు. తన ఇద్దరు కుమార్తెలు పాతపట్నం ఆల్ఆంధ్రరోడ్డు సూర్యనారాయణపురం వద్ద అక్షర స్కూల్లో చదువిస్తున్నాని. ఇటీవల డిసెంబర్ నెల 15వ తేదీలోగా తమ ఇద్దరు కుమార్తెల ఫీజు కట్టమని స్కూల్ యాజమన్యం చెప్పారన్నారు. అప్పడు డబ్బులు లేకపోవడంతో ఇప్పుడు కట్టడానికి వెళితే. 30 రోజుల లేటుగా కట్టినందుకు ఇద్దరు కుమార్తెలకు రూ.2400 ఆధనంగా వసులు చేశారని శనివారం విలేకరులు తెలియజేశారు. ఇదే విషయంపై ఎంఈవోకు కూడా ఫిర్యాదు చేస్తామని సోమెశ్వరరావు తెలిపారు. ఫీజు విషయంపై ఎంఈవో గోవిందరావును సంప్రదించగా నాకు ఫిర్యాదు అందలేదని. అందితే స్కూల్పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 8వ విడత ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ప్రారంభం

**అరకులోయ, జనవరి 25, మేజర్ న్యూస్:**
ఎనిమిదో విడత ఫౌండేషన్ లిటరసీ అండ్ నుమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) శిక్షణా తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి.మండలంలోని బోసుబెడ గుడ్ మార్నింగ్ ప్రైవేట్ రిసార్ట్స్ లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు.ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన,మెళుకువలు వంటి తదితర నూతన అంశంపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తున్నారు.మహిళా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను జిల్లా సమగ్ర శిక్షణ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ స్వామి నాయుడు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ.భాస్కరరావు,ప్రథం జిల్లా కోఆర్డినేటర్ వి.వెంకన్న,మండల



విద్యాశాఖ అధికారులు వంతల.త్రినాధరావు,పి.భారతిరత్నం, మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్, శ్యాంసుందర్, రమేష్,బలరాం,మాణిక్యం,పద్మ, కేఆర్ పీస్, డిఆర్పిస్,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలిలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

**టెక్కలి జనవరి25,మేజర్ న్యూస్:**
టెక్కలి డివిజన్ ఆర్డీవో ఎంఎం కృష్ణమూర్తి అధ్యక్షతన శనివారం జాతీయ ఓటర్స్ డే ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ వరకు పలు కాలేజీల విద్యార్థులు, రెవెన్యూ, సచివాలయం సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ జంక్షన్లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డుకు అప్లై చేసుకోవాలని సూచించారు.

# ప్రజాస్వామ్యానికి 'ఓటే జీవనాడి'

## ఆర్డీఓ క్రిష్ణమూర్తి

**టెక్కలి, జనవరి25,మేజర్ న్యూస్:**
ప్రతీ పౌరుడూ ఓటును కలిగి ఉండడం ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల మాత్రమే ప్రజాస్వాం పదికాలాల పాటు పరిడవిల్లుతుందని టెక్కలి ఆర్డిఓ ఎం.క్రిష్ణమూర్తి అభిప్రాయ పడ్డారు. భారత జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా టెక్కలి ఐతమ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ సేవా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు అవగాహనా సదస్సులో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఏ రంగంలోనైనా దేశ భవిష్యత్ మార్చే సత్తా యువతకు ఉందని మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా యువత ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటు నమోదుకు గతంలో ఏడాదిలో ఒకే సారి అవకాశం ఉండేదని ప్రస్తుతం ప్రతీ మూడు మాసాలకోసారి ఓటు నమోదు చేసుకోనేందుకు భారత ఎన్నికల సంఘం



వీలు కల్పిస్తూ ఆదేశాలించిదని ఆయన చెప్పారు. ఓటు నమోదును ఆన్లైన్ ద్వారా, సంబందిత ధరఖాస్తును పూరించి లేదా బూత్లవల్ ఆఫీసర్ వద్ద చేసుకొనే వీలుందని అన్నారు. టెక్కలి నియోజక వర్గంలో 6వేల మంది యువ ఓటర్లు నమోదు కావలసి ఉండగా కేవలం 2 వేల మంది మాత్రమే తమ పేర్లు నమోదు చేసుకోవడం విచారకర మని మిగిలిన 4 వేల మంది ఓటును పొందాలని కోరారు. మూల పేట పోర్టుతో పాటు ఇండస్ట్రియల్ కారిడార్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే పెద్దఎత్తున ఉపాది, ఉద్యోగ అవకాశాలు కలుగుతా యన్నారు. అయితే ప్రతీ వ్యక్తి ఎవరికి వారు నైపుణ్యతలను, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై విద్యార్థులు, సిబ్బందితో ప్రమాణం చేయించారు. ఐతమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఎస్.రవికుమార్, సూపరింటిండెంట్ కోటేశ్వరరావు, ఎస్టేట్ మేనేజర్ పిరియా రమేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ ఎస్. వి. మారుతీ ప్రసాద్, జాకా సురేష్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.